ప్రజాశక్తి

సోమవారం 25 నవంబర్ 2024

8 పేజీలు

విశాఖపట్నం

అనకాపల్లి

'ఉక్కు'పై ప్రధాని స్పందించాల్సిందే..

గాజువాకలో ప్రజలు, కార్మికులు భారీ ప్రదర్శన, బహిరంగ సభ

అభివాదం చేస్తున్న సిహెచ్.నర్సింగరావు, ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నాయకులు, ప్రజా సంఘాల నేతలు

ప్రజాశక్తి - గాజువాక

విశాఖ నగరానికి రాకముందే వైజాగ్ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ నిర్ణయాన్ని ఉపసంహరించుకుంటున్నట్టు ప్రధాని మోడీ ప్రకటించాలంటూ విశాఖలో కార్మికులు, ప్రజలు ఆదివారం నినదించారు. కేంద్ర బిజెపి ప్రభుత్వ కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ, విశాఖ అఖిలపక్ష కార్మిక, ప్రజా సంఘాలు, మహిళా, రైతు సంఘాల ఆధ్వర్యంలో గాజువాకలో తలపెట్టిన ర్యాలీ, సభకు పెద్ద సంఖ్యలో జనం హాజరయ్యారు. మోడీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై గర్జించారు. పాత గాజువాక నుంచి కొత్త గాజువాక తిరిగి కొత్త గాజువాక నుంచి పాత గాజువాక కూడలి వరకూ జరిగిన ర్యాలీలో భారీ సంఖ్యలో ప్రజానీకం పాల్గొనగా వారిపై పూలుజల్లి స్థానికులు అపూర్వ స్వాగతం పలికారు. స్టీల్‌ప్లాంట్‌ను రక్షించాలన్న నినాదాలు ఆ ప్రాంతంలో మార్మోగాయి. అనంతరం పాత గాజువాక కూడలిలో జరిగిన బహిరంగ సభలో సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్.నర్సింగరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ అండతో దేశాన్ని కబళిస్తున్న కార్పొరేట్ శక్తులకు వ్యతిరేకంగా ఐక్య పోరాటాలను మరింత ఉధృతం చేయాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఛైర్మన్లు డి.ఆదినారాయణ, మంత్రి రాజ శేఖర్, నాయకులు జె.అయోధ్యరామ్, కెఎస్ఎన్.రావు, నీరుకొండ రామచంద్రరావు, యు.రామస్వామి, జె.రామకృష్ణ, డిసిఎంఎస్ మాజీ ఛైర్‌పర్సన్ పల్లా చినతల్లి, ప్రజా సంఘాల నాయకులు మణి, రెడ్డి వెంకటరావు, కుమార మంగళం, కెఎం.శ్రీనివాసరావు, రాంబాబు, ఎన్.రామారావు, రైతు సంఘం నాయకులు ఈశ్వర్, ఉక్కు నాయకులు కారు రమణ, మసేన్‌రావు, డివి.రమణారెడ్డి, బొడ్డు పైడిరాజు, కరణం సత్యారావు, పుల్లారావు, రమణమూర్తి, వి.ప్రసాద్, రాజా, నమ్మి రమణ, పెద్ద సంఖ్యలో ఉక్కు కార్మికుల కుటుంబీకులు పాల్గొన్నారు.

(ప్రధాన వార్త మెయిన్‌లో..)

ఏర్పాట్లపై చర్చిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

ప్రధాని పర్యటన ఏర్పాట్లపై సమీక్ష

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్, ఎంవిపి.కాలనీ : ఈ నెల 29న దేశ ప్రధాని నరేంద్ర మోడీ పర్యటన దాదాపు ఖరారైన నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఎంఎన్.హరేంధిర ప్రసాద్ స్థానిక ప్రజా ప్రతినిధులు, వివిధ విభాగాల ఉన్నతాధికారులతో కలిసి కలెక్టరేట్ మీటింగు హాలులో ఆదివారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. రోడ్ షో నిర్వహణ, ఎయు ఇంజినీరింగ్ కళాశాలలో సభ, ప్రజల సీటింగ్ ఏర్పాట్లు, రవాణా సదుపాయం తదితర అంశాలపై విశాఖ ఎంపీ ఎం.శ్రీభరత్, పశ్చిమ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ పి.గణబాబు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు, ఉత్తర ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్ రాజు, పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు, ఇతర అధికారులతో సుదీర్ఘంగా చర్చించారు. ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి వచ్చే విఐపిలు, ప్రధాన మంత్రికి స్వాగతం ఏర్పాట్లు, రోడ్ షో, ప్రజలకు తాగునీరు, ఆహారం, ఇతర కనీస వసతుల కల్పన తదితర అంశాలపై ప్రజా ప్రతినిధులు, అధికారులు సలహాలు, సూచనలు అందజేశారు. ప్రధాన మంత్రి పర్యటనకు సంబంధించిన అంశాలపై ముందుగా జిల్లా కలెక్టర్ వివరించారు. కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి, రాష్ట్ర గవర్నర్, ఉప ముఖ్యమంత్రి వస్తున్నందున వారు ఉండేందుకు బస ఏర్పాట్లపై చేపట్టబోతున్న ప్రాథమిక చర్యలను వెల్లడించారు.

గవర్నర్ నోవొటెల్, ముఖ్యమంత్రి పోర్టు గెస్ట్ హౌస్‌లో ఉండేందుకు ప్రాథమికంగా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఈ నెల 29వ తేదీ సాయంత్రం మిగతా 2లో..

ఆందోళనలో అన్నదాతలు

▶ వార్త 7లో..

26న నిరసనను జయప్రదం చేయాలి

▶ వార్త 8లో..

విద్యావ్యవస్థతో ప్రయోగాలు వద్దు : యుటిఎఫ్

▶ వార్త 5లో..

కళా ప్రదర్శనలతో నీరాజనం అర్పిస్తున్న విద్యార్థినులు

గొప్ప కళాకారుడు సన్యాసిరావు

◆ సంస్మరణ సభలో పలువురు వక్తలు ◆ 'పాట నేనౌతా'తో స్వర నీరాజనం

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : ప్రజలను కదిలించే పాటలు రాసి, గానం చేసిన ధన్యజీవి సన్యాసిరావు అని పలువురు వక్తలు కొనియాడారు. 'పాట నేనౌతా' శీర్షికతో ప్రజా గాయకుడు, రచయిత జి.సన్యాసిరావు సంస్మరణ సభ ఆదివారం అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రంలో జరిగింది. అందులో భాగంగా కళారూపాల నీరాజన కార్యక్రమాన్ని వందలాది మంది కళాకారులతో నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఉత్తరాంధ్ర పట్టభద్రుల నియోజకవర్గం మాజీ ఎమ్మెల్సీ ఎంవిఎస్.శర్మ మాట్లాడుతూ సన్యాసిరావు స్ఫూర్తితో కళారూపాల ద్వారా ప్రభుత్వ రంగ పరిశ్రమల పరిరక్షణకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. సాంస్కృతిక ప్రదర్శనలు మరింత మిగతా 2లో..

పరిశ్రమల అభివృద్ధికి కార్యాచరణ

◆ వివిధ దశల్లో 27 పరిశ్రమలు ◆ కోడూరులో ఎంఎస్ఎంఇ పార్కు ◆ 'ప్రజాశక్తి'తో జిల్లా పరిశ్రమల శాఖాధికారి నాగరాజరావు

ప్రజాశక్తి - అనకాపల్లి ప్రతినిధి

'వికసిత్ ఆంధ్ర - 2047లో భాగంగా జిల్లాలో కొత్త పరిశ్రమల ఏర్పాటుకు ఐదేళ్ల కార్యాచరణ తయారుచేశాం. భారీ పరిశ్రమలు, మైక్రో, స్మాల్ అండ్ మీడియం ఎంటర్‌ప్రైజస్ (ఎంఎస్ఎంఇ)లో కొత్త యూనిట్లు రానున్నాయి. పరిశ్రమలకు అవసరమైన మౌలిక సదుపాయాలను ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ (ఎపిఐఐసి) సమకూర్చుతుంది. పరిశ్రమలతో ఉపాధి అవకాశాలు పెరగనున్నాయి. కొత్త పరిశ్రమల రావడం కోసం నూతన పారిశ్రామిక విధానాన్ని ప్రభుత్వం ప్రకటించింది. కార్మిక సంక్షేమం, భద్రతకు ప్రాధాన్యత ఇస్తోంది' అని జిల్లా పరిశ్రమల శాఖాధికారి జి.నాగరాజరావు తెలిపారు. 'ప్రజాశక్తి'కి ఇచ్చిన ఇంటర్వ్యూలో జిల్లాలో పరిశ్రమల అభివృద్ధికి చేస్తున్న కృషిని వివరించారు. ప్రధానాంశాలు ఆయన మాటల్లోనే...

జిల్లాలో పరిశ్రమలు ఎన్ని ఉన్నాయి ?

జిల్లాలో 11 రకాల ఉత్పత్తులకు సంబంధించిన భారీ పరిశ్రమలు 126 ఉన్నాయి. రూ.44,394 కోట్ల

పెట్టుబడులతో అపెరల్స్, బల్క్ డ్రగ్స్, ఫార్మాస్యూటికల్స్, కెమికల్, సుగర్, సిమెంట్ తదితర ఫ్యాక్టరీలున్నాయి. ఈ పరిశ్రమల్లో 67,912 మంది పనిచేస్తున్నారు.

రానున్న కొత్త పరిశ్రమలేంటి ?

రూ.1,28,634 కోట్ల పెట్టుబడులతో 27 భారీ పరిశ్రమలు ఏర్పాటుకానున్నాయి. ఇవి మిగతా 2లో..

మొదటి పేజీ తరువాయి..

సన్యాసిరావు చిత్రపటం వద్ద నివాళ్లర్పిస్తున్న నాయకులు, కళాకారులు

గొప్ప కళాకారుడు సన్యాసిరావు

విస్తృతం కావాలని, వాడవాడలా జనాన్ని చైతన్యం చేయాలని అన్నారు. సిపిఎం విశాఖ జిల్లా కార్యదర్శి ఎం జగ్గునాయుడు మాట్లాడుతూ నిత్యం కష్టజీవులు, సామాన్యులు పడుతున్న కష్టాలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లేలా సన్యాసిరావు రచించిన పాటలు ఉండేవన్నారు. మెరుగైన సమాజం కోసం జీవితాంతం పరితపించిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. బిహెచ్‌పివిలో పర్మినెంట్ ఉద్యోగిగా ఉండే సన్యాసిరావు తన కుటుంబం, పిల్లల బాగోగులు గురించి కాకుండా, కోట్ల ఆస్తులను సంపాదించాలనే భావనతో కాకుండా, తరతరాలు చెప్పుకునే విధంగా, కష్టజీవుల, శ్రమజీవుల కష్టాలపై పాటలు రాస్తూ, పాడుతూ అనేకమంది కవులు, కళాకారులను సమాజానికి అందించారని తెలిపారు. ఆయన కుటుంబంలో ఎదుర్కొన్న కష్టాలనే కొన్ని పాటలుగా రాసి గానం చేశారని గుర్తు చేశారు. శ్రీకాకుళం జిల్లాకు చెందిన సీనియర్ జర్నలిస్ట్, రచయిత నల్లి ధర్మారావు మాట్లాడుతూ ఇది ఆరుద్ర శతజయంతి సంవత్సరమన్నారు. ఆయన ప్రజా కవులు, మజా కవులు అని రెండు రకాల వారు ఉంటారని చెప్పారని, ఇందులో గంగిరెడ్ల సన్యాసిరావు ప్రజాకవిగా జీవితాంతం ఉండటం హర్షించదగిన విషయమని అన్నారు. తన చూపు తగ్గుతూ వస్తున్నప్పటికీ పాటలు రాయటం, పాడటం మానుకోలేదన్నారు. ఉద్యమాలు తమకు అవసరమైన కవులను, రచయితలను సృష్టిస్తాయని చెప్పారు. అలా సృష్టించబడ్డ కవి సన్యాసిరావు అన్నారు. అందుకే ఆయన పాటలలో జీవం ఉంటుందన్నారు. చివరి శ్వాస వరకు ఆయన కష్టజీవుల, శ్రమజీవుల పక్షాన జీవించారని చెప్పారు. కవి, గాయకుడు ఒకరే అయితే అటువంటి వారిని వాగ్గేయకారుడు అంటారని, సన్యాసిరావు ఆ కోవకు చెందిన వ్యక్తి అని కొనియాడారు. సభకు ప్రజానాట్యమండలి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.చంటి అధ్యక్షత వహించారు. సభలో ప్రజా నాట్యమండలి రాష్ట్ర ఉపాధ్యక్షులు జి.రమణ, సాహితీ స్రవంతి నాయకులు చీకటి దివాకర్, నటులు, రచయిత బివి.అప్పారావు, ప్రజానాట్యమండలి సీనియర్ నాయకులు అరుణ్‌జీ, జగన్, ఎస్ఎం.బాషా, దండు నాగేశ్వరరావు, ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు చిరంజీవి, కార్యదర్శి అప్పన్న శివ, సన్యాసిరావు కుమారుడు స్టాలిన్, పెన్షనర్ల సంఘం కార్యదర్శి ఎస్‌కె.హుస్సేన్, సుందరయ్య, స్టీల్‌ప్లాంట్ యూనియన్ నాయకులు దాసు, లీలావతి, పెంటకోట రామారావు తదితరులు పాల్గొన్నారు. సన్యాసిరావు రాసిన పలు గీతాలను ఈ సందర్భంగా పలువురు గాయకులు పాడి వినిపించగా, కొన్ని గీతాలకు సాంస్కృతిక ప్రదర్శనలను రూపొందించి ప్రదర్శించారు.

పరిశ్రమల అభివృద్ధికి కార్యాచరణ

ఉత్పత్తి ప్రారంభిస్తే 86,132 మందికి ఉపాధి లభించనుంది. ఈ పరిశ్రమలు వివిధ దశల్లో వున్నాయి. వీటిలో కొన్ని త్వరలో ఉత్పత్తి ప్రారంభించనున్నాయి. వికసిత్ ఆంధ్ర 2047లో భాగంగా కొత్త పరిశ్రమల ఏర్పాటుకు ఐదేళ్ల కార్యాచరణ తయారుచేశాం.

ఎంఎస్ఎంఇలు ఎన్ని వున్నాయి ?

రూ.2476 కోట్ల పెట్టుబడితో 17 రకాల ఉత్పత్తులకు సంబంధించి మైక్రో, స్మాల్ అండ్ మీడియం ఎంటర్‌ప్రైజస్ (ఎంఎస్ఎంఇ) 18,530 యూనిట్లు వున్నాయి. లక్ష మందికిపైగా ఉపాధి పొందుతున్నారు. సింగిల్ డెస్క్ పోర్టల్(ఎస్‌డిపి)లో ఈ ఆర్థిక సంవత్సరంలో వచ్చిన 410 దరఖాస్తులకు ఇంతవరకు 353 యూనిట్లు ఏర్పాటుకు అనుమతులు లభించాయి.

ప్రతిపాదిత పరిశ్రమలకు తీసుకుంటున్న చర్యలేంటి ?

కోడూరులో ఎంఎస్ఎంఇ పార్కులో యూనిట్ల ఏర్పాటు కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్నాం. 250 పారిశ్రామిక ప్లాట్లున్నాయి. స్మాల్ అండ్ మీడియం ఎంటర్‌ప్రైజస్ (ఎస్ఎంఇ) ప్రోత్సహిస్తున్నాం. అచ్యుతాపురం సమీపంలో 1200 ఎకరాల్లో లక్షా పది వేల కోట్ల పెట్టుబడులతో ఇంటిగ్రేటెడ్ గ్రీన్ హైడ్రోజన్ హబ్ రానుంది. ఇది పూర్తయితే 31 వేల మందికి ఉపాధి లభించనుంది. కొత్త పరిశ్రమల ఏర్పాటు, ఉపాధి కల్పనకు ప్రభుత్వం కొత్త పారిశ్రామిక విధానం ప్రకటించింది. కొత్త పరిశ్రమలను ప్రోత్సహిస్తోంది.

కష్టాల్లో గ్రంథాలయ సంస్థ పెన్షనర్లు

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా గ్రంథాలయ సంస్థకు చెందిన 1239 మంది పెన్షనర్లకు అక్టోబర్ నెల పెన్షన్ నేటి వరకూ జమ కాలేదని, దీంతో పింఛన్ మీదే ఆధారపడి బతుకుతున్న వారు అనేక ఇబ్బందులు పడుతున్నారని జిల్లా గ్రంథాలయ సంస్థల పింఛనుదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతు మల్లేశ్వరరావు ఆవేదన వెలిబుచ్చారు. ఆదివారం ఈ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, రాష్ట్ర విద్య, గ్రంథాలయ శాఖ మంత్రి నారా లోకేష్‌లకు ఈ మెయిల్ ద్వారా సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని పంపించారు. ముఖ్యంగా ఫ్యామిలీ పెన్షనర్లు పింఛన్ సక్రమంగా అందక వైద్య చికిత్స కోసం, మందుల కొనుగోలు కోసం, దైనందిన కుటుంబ అవసరాల కోసం ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రతి నెలా పింఛన్‌ను సకాలంలో అందజేయాలని పలుమార్లు ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేసిన విషయాన్ని గుర్తుచేశారు.

ముగిసిన సోలార్ ఎక్స్‌పో

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : ఆంధ్రప్రదేశ్ సోలార్ ఎనర్జీ అసోసియేషన్ ఆధ్వర్యంలో రీ నెక్స్ట్ పేరుతో నిర్వహించిన సోలార్ రెన్యూవబుల్ ఎనర్జీ ఎక్స్‌పో - 2024 విజయవంతంగా ముగిసినట్లు ఆంధ్రప్రదేశ్ సోలార్ ఎనర్జీ అసోసియేషన్ అధ్యక్షులు హేమ కుమార్, జనరల్ సెక్రటరీ రామ మోహన్‌రావు, ఉపాధ్యక్షులు నాగరాజు, కోశాధికారి జయబాబు, సంయుక్త కార్యదర్శి శ్రీనివాసరావు తెలిపారు. ఆంధ్రా యూనివర్సిటీ గ్రౌండ్‌లో మూడు రోజుల పాటు నలభై స్టాల్స్‌తో నిర్వహించిన ఎక్స్‌పోకు విశాఖ ప్రజల నుంచి విశేష ఆదరణ లభించినట్లు తెలిపారు. కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన సూర్య ఘర్ పథకంపై విశాఖ ప్రజలు విశేష ఆసక్తి చూపించారని నిర్వాహకులు తెలిపారు. తమకు అన్నివిధాలా సహకరించిన ఆంధ్రప్రదేశ్ ఈస్టర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్, నెడ్‌క్యాప్ అధికారులకు, ఎక్స్‌పోలో స్టాల్స్ ఏర్పాటు చేసిన ప్రముఖ సోలార్ ప్యానెల్ తయారీదారులు, సరఫరాదారులకు, స్టేట్ బ్యాంకు అధికారులకు నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.

విశాఖలో ఎక్స్‌పో విజయవంతమైన ఉత్సాహంతో రాష్ట్ర వ్యాప్తంగా మరిన్ని ఎక్స్‌పోలు నిర్వహించేందుకు ప్రణాళికలు రూపొందిస్తామని తెలిపారు.

వెంకటస్వామికి తన్నీరు కోటయ్య పురస్కారం

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : ఆంధ్ర విశ్వకళాపరిషత్ తెలుగు ఆచార్యులు డాక్టర్ బూసి వెంకటస్వామి తన్నీరు కోటయ్య స్మారక జాతీయ సాహితీ ప్రతిభా పురస్కారాన్ని ఒంగోలు కళామిత్రమండలి (తెలుగు లోగిలి) 18వ వార్షికోత్సవ వేడుకల సందర్భంగా ఒంగోలులోని ఎన్‌టిఆర్ కళాక్షేత్రంలో జరిగిన జాతీయ స్థాయి సాహితీ ప్రతిభా పురస్కారాల ప్రదానోత్సవ సభలో అందుకున్నారు. ప్రముఖ సాహితీ సంస్థ మహతి వ్యవస్థాపక అధ్యక్షులు మహతి తన్నీరు బాలాజీచే వారి తండ్రి పేరు మీద నెలకొల్పబడిన ఈ పురస్కారాన్ని ప్రముఖ కవి, సాహితీవేత్త కె.శివారెడ్డి, కృష్ణా జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు గుత్తికొండ సుబ్బారావు, కార్యదర్శి డాక్టర్ జివి.పూర్ణచందు, ప్రముఖ సంగీత విద్వాంసులు డాక్టర్ భూసురపల్లి వెంకటేశ్వర్లు, నాగభైరవ సాహితీ పీఠం అధ్యక్షులు డాక్టర్ నాగభైరవ ఆదినారాయణ, కళా మిత్ర మండలి (తెలుగు లోగిలి) జాతీయ అధ్యక్షులు డాక్టర్ నూనె అంకమ్మరావు, కార్యదర్శి సింహాద్రి జ్యోతిర్మయి, అవార్డ్ కమిటీ ఛైర్మన్ డాక్టర్ తేళ్ల అరుణ చేతుల మీదుగా వెంకటస్వామి స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయనకు విశ్వవిద్యాలయ ఉన్నతాధికారులు, తెలుగు విభాగ ఆచార్యులు, పరిశోధక విద్యార్థులు, స్నాతకోత్తర విద్యార్థులు, తెలుగు సాహితీ, భాషాభిమానులు అభినందనలు తెలియజేశారు.

సందడిగా కార్తీక వనసమారాధన

ప్రజాశక్తి - విశాఖపట్నం: వివేకానంద నగర్ పీపుల్స్ వెల్ఫేర్ అండ్ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక పార్కులో ఆదివారంకార్తీక వనసమారాధన జరిగింది. పిల్లలు ఆటపాటలు, సాంస్కృతిక కార్యక్రమాలతో సందడి చేశారు. కమిటీ నిర్వాహకులు కెఆర్‌కె మూర్తి, రాంబాబు శ్రీహరిరాజు శ్రీనివాసరావు, గౌరవాధ్యక్షులు మంతెన పెద్దిరాజు, అధ్యక్షులు మధుసూదన్‌రెడ్డి, కార్యదర్శి నాగేశ్వరరావు, కోశాధికారి మురళీకృష్ణ, జాయింట్ సెక్రటరీలు ఉదయ్, వెంకటేశ్వర్లు, భానుమతి కోటేశ్వరరావుచ రాఘవ, సివిఎస్ బాబు, కార్యవర్గ సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు.

సాంస్కృతిక ప్రదర్శనలతో ఆకట్టుకున్న చిన్నారులు

ప్రధాని పర్యటన ఏర్పాట్లపై సమీక్ష

(మొదటి పేజీ తరువాయి..) ప్రధాన మంత్రి ఐఎన్ఎస్ డేగాకు చేరుకొని అక్కడ నుంచి రోడ్డు మార్గం లేదా వాయు మార్గం ద్వారా ఏయు ఇంజినీరింగ్ కళాశాల మైదానానికి చేరుకుంటారని, అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రజలను ఉద్దేశించి మాట్లాడతారని వివరించారు. వివిధ అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, పూర్తైన ప్రాజెక్టుల ప్రారంభోత్సవాలు ఉంటాయని తెలిపారు. ఎయిర్ పోర్టు నుంచి రోడ్డు మార్గం ద్వారా వచ్చినట్లయితే టైకూన్ జంక్షన్ నుంచి ఎస్‌పి బంగ్లా వరకు ప్రధాని రోడ్ షో ఉండొచ్చని పేర్కొన్నారు. దీనికి సంబంధించి ప్రాథమికంగా జిల్లా యంత్రాంగం నుంచి చర్యలు చేపడుతున్నట్లు ప్రజా ప్రతినిధులకు వివరించారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రజాప్రతినిధులు, అధికారులు సహకారం అందించాలని కలెక్టర్ ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. సమావేశంలో పోలీస్ కమిషనర్ శంకబ్రత బాగ్చీ, జివిఎంసి కమిషనర్ పి.సంపత్ కుమార్, జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్, జిల్లా రెవెన్యూ అధికారి బిహెచ్.భవానీ శంకర్, ఆర్‌డిఒలు పి.శ్రీలేఖ, సంగీత్ మాథుర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ప్రధాని పర్యటన షెడ్యూల్ ఇలా..

ప్రాథమిక షెడ్యూల్ ప్రకారం.. ఈ నెల 29 సాయంత్రం 3.40 గంటలకు వాయు మార్గం ద్వారా ఐఎన్ఎస్ డేగాకు ప్రధాని చేరుకుంటారు. అక్కడ నుంచి రోడ్డు మార్గం ద్వారా కాన్వెంట్ జంక్షన్, రైల్వే స్టేషన్, సంపత్ వినాయక్ టెంపుల్, టైకూన్, సిరిపురం జంక్షన్ మీదుగా ఎస్‌పి బంగ్లా రోడ్డు నుంచి ఎయులోని ప్రధాన వేదిక వద్దకు 4.40 గంటలకు వస్తారు. ఈ క్రమంలో టైకూన్ జంక్షన్ నుంచి ఎస్‌పి బంగ్లా వరకు 500 మీటర్ల మేర రోడ్ షో నిర్వహిస్తారు. ప్రజలకు అభివాదం చేసుకుంటూ ప్రధాని బహిరంగ సభకు చేరుకుంటారు. అక్కడ నిర్దేశించిన కార్యక్రమంలో 4.45 నుంచి 5 గంటల వరకు రాష్ట్ర గవర్నర్, రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రులతో కలిసి వివిధ ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తారు.

ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి ప్రసంగాల అనంతరం 5.25 నుంచి 5.43 గంటల మధ్య ప్రధాన మంత్రి ప్రజలను ఉద్దేశించి మాట్లాడతారు. తదుపరి 5.45 గంటలకు సభా వేదిక నుంచి ఎయిర్ పోర్టుకు తిరుగుపయనమవుతారు

IN THE HONOURABLE COURT OF IInd ADDL. SENIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM
E.P. 142 / 2023 O.S. 896 / 15

Between:
P.Satyarao (died) & Others . . . DHrs
And:
Y.Sarojini & Others . . . JDRs

NOTICE

JDR-4: Y.Divya swapna
D/o. Late Ganiraju, D.No.13-471
Arilova, Visakhapatnam

పై నెంబరు అమలును Send for the attachment amount నిమిత్తం దాఖలు చెయ్యగా యుందలి JDR 4 అయిన మీకు రూలు 22 నోటీసు మీకు ఎన్నిసార్లు పంపించినను మీకు చేరని కారణంగా యీ ప్రకటన ద్వారా మీ హాజరు నిమిత్తం **తే:16-12-2024దీకి** వాయిదా అయివున్నది. కావున **తే:16-12-2024 దీన ఉదయం 10-30 గం॥లకు** పై కోర్టులో స్వయంగా గాని వకీలు ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెల్పగలరు. లేనిచో సదరు కేసును మీ పరోక్షమందు తీర్మానించడమగును.

(By Court)
M.CHINNAYYA
V.ADITYA
Advocates,
Visakhapatnam.
Visakhapatnam. Cell : 9000900886
Dt. 21-11-24

IN THE HONOURABLE COURT OF THE VII ADDITIONAL DISTRICT JUDGE AT VISAKHAPATNAM
I.A.820/2023 in O.S. 169/2013

Between:
Y.Sarojini . . . Petitioner/Plaintiff
And:
Mr. Appikonda Sanyasi (Died) and 3 others . . . Respondents/Defendants
To
R-3: Mr. Appikonda Appala Naidu, S/o. Late China Venkata Swamy Venkannapalem Village, Nagavaram Panchayat, Munagapaka Mandal, Anakapalli District.

NOTICE

Please take notice that the Honourable Court was pleased to order notice to you in the above matter through this publication as the above petitioner filed the above petition U/s. 5 of the limitation Act., for condoning the delay in LR's petition Therefore you are hereby called upon to appear before this Honourable Court on **Dt.12-12-2024; at 10.30 A.M.,** personally or through an Advocate. If you fail to appear before this Honourable Court on that day the matter will be heard in your absence and necessary orders will be passed against you.

N.S.V.REDDY
Advocate
Venumahdavi Villa,
N.G.G.O's Colony
Akkayapalem,
Visakhapatnam Visakhapatnam-16
Dt. 24-11-2024 Mobile: 9393102036

IN THE HONOURABLE COURT OF THE VII ADDITIONAL DISTRICT JUDGE AT VISAKHAPATNAM
I.A.821/2023 in O.S. 169/2013

Between:
Y.Sarojini . . . Petitioner/Plaintiff
And:
Mr. Appikonda Sanyasi (Died) and 3 others . . . Respondents/Defendants
To
R-3: Mr. Appikonda Appala Naidu, S/o. Late China Venkata Swamy Venkannapalem Village, Nagavaram Panchayat, Munagapaka Mandal, Anakapalli District.

NOTICE

Please take notice that the Honourable Court was pleased to order notice to you in the above matter through this publication as the petitioner filed the above petition Under order XXII Rule-9 (2) to set aside the abatement in adding the LR'S of the deceased 4th respondent. Therefore you are hereby called upon to appear before this Honourable Court on **12-12-2024; at 10.30 A.M.,** personally or through an Advocate. If you fail to appear before this Honourable Court on that day the matter will be heard in your absence and necessary orders will be passed against you.

N.S.V.REDDY
Advocate
Venumahdavi Villa,
N.G.G.O's Colony
Akkayapalem,
Visakhapatnam Visakhapatnam-16
Dt. 24-11-2024 Mobile: 9393102036

IN THE HONOURABLE COURT OF THE VII ADDITIONAL DISTRICT JUDGE AT VISAKHAPATNAM
I.A.822/2023 in O.S. 169/2013

Between:
Y.Sarojini . . . Petitioner/Plaintiff
And:
Mr. Appikonda Sanyasi (Died) and 3 others . . . Respondents/Defendants
To
R-3: Mr. Appikonda Appala Naidu, S/o. Late China Venkata Swamy Venkannapalem Village, Nagavaram Panchayat, Munagapaka Mandal, Anakapalli District.

NOTICE

Please take notice that the Honourable Court was pleased to order notice to you in the above matter through this publication as the above petitioner filed the above petition U/s. order XXII Rule-4 of C.P.C. for adding the LR's of the deceased 4th respondent. Therefore you are hereby called upon to appear before this Honourable Court on **Dt.12-12-2024; at 10.30 A.M.,** personally or through an Advocate. If you fail to appear before this Honourable Court on that day the matter will be heard in your absence and necessary orders will be passed against you.

N.S.V.REDDY
Advocate
Venumahdavi Villa,
N.G.G.O's Colony
Akkayapalem,
Visakhapatnam Visakhapatnam-16
Dt. 24-11-2024 Mobile: 9393102036

న్యాయం చేయాలి...

బాధిత రైతుల ఆవేదన

ప్రజాశక్తి- భీమునిపట్నం : 'సుమారు నాలుగేళ్ల క్రితం వైసిపి ప్రభుత్వ హయంలో ల్యాండ్ పూలింగ్ పేరుతో అప్పటి రెవెన్యూ అధికారులు తమ సాగులో ఉన్న భూమిని జగనన్న ఇళ్ల నిర్మాణం కోసం స్వాధీనం చేసుకున్నారు. ఇప్పటికీ తమకు ఆయా లే-అవుట్లలో ప్రత్యామ్నాయ స్థలం ఇవ్వలేదు' అంటూ పలువురు రైతులు ఆదివారం స్థానిక విలేకరుల వద్ద వాపోయారు. వివరాలు ఇలా ఉన్నాయి..

ఏళ్ల తరబడి జీడి మామిడి పంట వేసుకుని తమ సాగులో ఉన్న భూమిని 'జగనన్న ఇళ్ళ నిర్మాణం' కోసం గత ప్రభుత్వ హయంలో తీసుకున్న అప్పటి రెవెన్యూ అధికారులు ఇప్పటికీ అందుకు తగ్గట్టుగా పరిహారం గానీ, ఇళ్ల నిర్మాణం కోసం వేసిన లే-అవుట్‌లో ప్రత్యామ్నాయ స్థలం గానీ ఇవ్వలేదని మండల పరిధి బోడమెట్టపాలెంలోని బాధిత రైతులు వాపోయారు.

బోడమెట్టపాలెంలో తనకు చెందిన ఎకరా 20 సెంట్ల బంజరు భూమిలో జీడి మామిడి పంట వేసుకుని 37 ఏళ్లు గా జీవిస్తుండగా, జగనన్న ఇళ్ళ నిర్మాణం కోసం తమ భూమిని నాలుగేళ్ల క్రితం స్వాధీనం చేసుకున్నారని దాక మర్రి గ్రామానికి చెందిన బాధిత మహిళ పాలెపు దేవి వాపోయారు. రెవెన్యూ అధికారులు వేసిన లే-అవుట్‌లో ప్రత్యామ్నాయ స్థలం కూడా ఇవ్వలేదని చెప్పారు.

బోడ మెట్టపాలెంలో 40 ఏళ్లు గా రెండున్నర ఎకరాల బంజరు భూమిలో జీడి మామిడి పంట సాగు చేసుకుని జీవిస్తుండగా, తమ భూమిని కూడా జగనన్న ఇళ్ల నిర్మాణం కోసం రెవెన్యూ అధికారులు నాలుగేళ్ల క్రితం తీసుకొని ఇప్పటికీ ప్రత్యామ్నాయ స్థలం ఇవ్వలేదని దాకమర్రి గ్రామానికి చెందిన బాధిత మహిళ కంటుభుక్త అప్పలకొండ ఆవేదన వ్యక్తం చేశారు.

వుడా అధికారులు సైతం?

దాకమర్రిలో సుమారు 40 ఏళ్లుగా తమ సాగులో ఉన్న 3 ఎకరాల 60 సెంట్ల బంజరు భూమిని సుమారు 20 ఏళ్ల క్రితం అప్పటి వుడా అధికారులు స్వాధీనం చేసుకున్నారని, ప్రత్యామ్నాయ స్థలం ఇప్పటికీ ఇవ్వలేదని బాధిత రైతు కాళ్ల అప్పారావు వాపోయారు.

లక్ష్మీపురంలో ఉపాధి పనులను పరిశీలిస్తున్న కేంద్ర బృందం సభ్యులు

ఉపాధి పనుల పరిశీలన

ప్రజాశక్తి -భీమునిపట్నం : మండలంలోని లక్ష్మీపురం పంచాయతీ పరిధిలో మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద జరుగుతున్న పలు అభివృద్ధి పనులను స్థానిక ఎండిఒ ఎన్.హనుమంతరావుతో కలిసి మహాత్మాగాంధీ ఉపాధి హామీ పథకం ఉప కార్యదర్శి ఆశిష్ గుప్తా, డైరెక్టర్ షణ్ముఖ కుమార్, డ్వామా పీడీ పూర్ణిమాదేవి, ఎపిడి ఆంజనేయులు, ఎపిఒ గౌరి పరిశీలించారు.

15 మందిపై ఆర్‌డిఒ ఫిర్యాదు

ప్రజాశక్తి -భీమునిపట్నం : జివిఎంసి నాలుగో వార్డు కాపులుప్పాడ, సోమన్నపాలెం పరిధిలో కొండను తవ్వి గ్రావెల్‌ను అక్రమంగా తరలిస్తున్నట్లు రెవెన్యూ అధికారులు, సిబ్బంది క్షేత్ర స్థాయి పరిశీలనలో వెల్లడైన నేపథ్యంలో భాద్యులైన 15 మందిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని కోరుతూ పోలీసులకు స్థానిక ఆర్‌డిఒ కెసంగీత్‌మాధుర్ ఫిర్యాదు చేశారు. 15 మందిపై కేసు నమోదు చేసినట్లు సిఐ బి.సుధాకర్ తెలిపారు.

రక్తదాన శిబిరంలో పాల్గొన్న ఎమ్మెల్యే పంచకర్ల

వేపగుంటలో రక్తదాన శిబిరం

ప్రజాశక్తి-పెందుర్తి : ముత్యమాంబ సేవా పీఠం, చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యాన వేపగుంటలో ఆదివారం రక్తదాన శిబిరం నిర్వహించారు. సుమారు 15 మంది రక్తదానం చేశారు. ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు హాజరై మాట్లాడారు. రక్తదానం మరొకరి ప్రాణాన్ని నిలబెడుతుందన్నారు. రక్తదాన శిబిరాలను స్వచ్ఛంద సంస్థలు నిర్వహించడం అభినందనీయమన్నారు. పంచ గ్రామాల సమస్య ఏడాదిలోపే పరిష్కారమయ్యే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు

ప్రశంసా పత్రాలతో విద్యార్థులు

విజేతలకు బహుమతులు

ప్రజాశక్తి -మధురవాడ : బాలల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఆటల పోటీల్లో విజేతలకు అమరావతి కాలనీలో ఆదివారం బహుమతులు ప్రదానం చేశారు. వైజాగ్ చిల్డ్రన్స్ క్లబ్ ఆధ్వర్యాన ఈ నెల 13వ తేదీన కొమ్మాది, అమరావతి కాలనీలో బాలలకు కబడ్డీ, ఖోఖో, రన్నింగ్, లెమన్ అండ్ స్పూన్, డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో ఒకటో తరగతి నుంచి 9వ తరగతి వరకు వివిధ గ్రూపులుగా విద్యార్థులు పాల్గొన్నారు. విజేతలకు జ్ఞాపికలు, సర్టిఫికెట్స్ అందజేశారు. సిహెచ్.దివ్య ఆధ్వర్యాన జరిగిన కార్యక్రమంలో కొర్రాయి శివ, యామిని, వరలక్ష్మి, మాధవి, సంధ్య, మాధవి, మౌనిక జ్ఞాపికలు అందజేశారు.

అవయవదానానికి 102 మంది అంగీకారం

ప్రజాశక్తి -భీమునిపట్నం : 'మరణించినా జీవించండి' అనే నినాదంతో అఖిల భారత శరీర అవయవ దాతల సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు గూడూరు సీతామహాలక్ష్మి అధ్వర్యాన స్థానిక సన్ స్కూల్ ఆవరణలో అవయవ దానంపై ఆదివారం అవగాహన సదస్సు నిర్వహించారు. చనిపోయాక అవయవాలను, దేహదానం చేసేందుకు అంగీకరిస్తూ ఈ సదస్సులో 102 మంది ధ్రువపత్రాలు అందజేశారు. స్థానిక నీడి వెల్ఫేర్ అసోసియేషన్, లయన్స్ క్లబ్ ఆఫ్ భీమిలి గ్రేటర్ సహకారంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆయా సంఘాల, సంస్థల ప్రతినిధులు కె.శ్రీనివాస్, డాక్టర్ ఎన్ఎల్.రావు, వి.శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీతామహాలక్ష్మికి ధ్రువపత్రాలు అందజేస్తున్న శ్రీనివాస్ తదితరులు

సందడిగా జూ పార్కు

సందర్శకులతో సందడిగా ఉన్న జూ పార్కు

ప్రజాశక్తి - ఆరిలోవ : కార్తీకమాసాన్ని పురస్కరించుకొని ఆదివారం ఇందిరాగాంధీ జంతు ప్రదర్శన శాల సందర్శకులతో సందడిగా కనిపించింది. కుటుంబ సభ్యులు, కళాశాల, పాఠశాల విద్యార్థులు అధిక సంఖ్యలో రావడంతో జూ పార్కు కిటికిట లాడింది. ఆదివారం ఉదయం నుంచి కుటుంబ సభ్యులు, విద్యార్థులు గుంపులు గుంపులుగా జూ పార్కు అంతా తిరుగుతూ ఎన్‌క్లోజర్లలో జంతువులను చూస్తూ సంతోషంగా గడిపారు.

జూ పార్కు ఆదాయం రూ.9.61 లక్షలు

ఆదివారం ఇందిరాగాంధీ జంతు ప్రదర్శనశాలను 13,650 మంది సందర్శకులు సందర్శించారు. వీరి నుంచి జూ పార్కుకు రూ.9.61,724 ఆదాయం లభించిందని జూ క్యూరేటర్ మంగమ్మ తెలిపారు.

పలుచోట్ల ఎన్‌సిసి డే

గీతంలో ఎన్‌సిసి డేలో పాల్గొన్న విద్యార్థులు

ప్రజాశక్తి-మధురవాడ : గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం క్రీడా విభాగం, ఎన్‌సిసి ఆధ్వర్యాన జరిగిన కేడెట్ కార్ప్స్ (ఎన్‌సిసి) 76వ వ్యవస్థాపక దినోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. గీతం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వై.గౌతమరావు ముఖ్య అతిథిగా హజరై మాట్లాడారు. యువతలో జాతీయతా భావాన్ని, దేశభక్తిని పెంపొందింప చేయడంలో ఎన్‌సిసి కీలక పాత్ర పోషిస్తోందన్నారు. భారత ప్రభుత్వం చేపట్టిన వికసిత భారత్ కార్యక్రమంలో ఎన్‌సిసి పాత్రను వక్తలు నొక్కి చెప్పారు. ఎస్‌సిసి కేడెట్లు సహ విద్యార్థుల వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దడంలో, మంచి ప్రవర్తనతో మెలిగేలా చూడాలన్నారు. ఎన్‌సిసి డే సందర్భంగా కల్నల్ తపస్‌మండల్, లెఫ్టినెంట్ కల్నల్ పల్లవివెర్మ పాల్గొని మొక్కలను నాటారు. కార్యక్రమంలో గీతం క్రీడా విభాగం డైరక్టర్ డాక్టర్ విజయకుమార్, గీతం విద్యార్థి విభాగం డైరక్టర్ బాలాకుమార్, వివిధ విభాగాల అధిపతులు, గీతం సెక్యూరిటి హెడ్ ఆంజనేయులు, ఎన్‌సిసి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. ఎన్‌సిసి డే సందర్భంగా గీతం కళాకృతికి చెందిన విద్యార్థులు వివిధ రకాల సాంస్కృతిక ప్రదర్శనలు, సైబర్ సెక్యూరిటీ మీద నాటిక రూపంలో విద్యార్థులు అద్భుత ప్రదర్శన చేశారు.

బుల్లయ్య కళాశాలలో...

సీతమ్మధార : డాక్టర్ లంకపల్లి బుల్లయ్య కళాశాలలో 4(ఎ) నేవీ మెడికల్ యూనిట్ 76వ ఎన్‌సిసి డే వేడుకలను నిర్వహించారు. కమాండింగ్ ఆఫీసర్ సర్జన్ కమాండర్ పాండా ఎఎన్‌ంలు లెఫ్టినెంట్ లక్ష్మణ బాబు, లెఫ్టినెంట్ రమా గోస్వామి 130 మంది ఎన్‌సిసి కేడేట్స్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎన్‌సిసి డేను పురస్కరించుకొని కమాండింగ్ ఆఫీసర్ సాయుధదళాలలో అవకాశాల గురించి ఎన్‌సిసి ప్రాముఖ్యత గురించి వివరించారు.

టిడిపి పోస్టర్‌ను విడుదల చేస్తున్న పప్పు రాజారావు

టిడిపి సభ్యత్వ నమోదు

ప్రజాశక్తి -యంత్రాంగం

గాజువాక : జివిఎంసి 71వ వార్డు పరిధి శ్రీనగర్, శ్రీరామ్‌నగర్, సుందరయ్య కాలనీలో టిడిపి సభ్యత్వ నమోదును పార్టీ రాష్ట్ర పరిశీలకులు పప్పు రాజారావు ఆదివారం ప్రారంభించారు. పార్టీ ముద్రించిన పోస్టర్లను ఈ సందర్భంగా ఆయన విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు నాయకులు నక్కా రాజారావు, కె.చంద్రరావు, ఎస్.చంద్రరావు, పెతకంశెట్టి జగన్‌మోహన్, అప్పలనాయుడు, వెంకట్, పాల్గొన్నారు.

10వ వార్డులో...

ఆరిలోవ : జివిఎంసి 10వ వార్డులో టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం జోరుగా కొనసాగుతోంది. వార్డు కార్పొరేటర్ మద్దిల రామలక్ష్మి ఆధ్వర్యాన ఆదివారం సభ్యత్వ నమోదు చేపట్టారు. వార్డులోని టిడిపి సానుభూతిపరులు, కార్యకర్తలు స్వచ్ఛందంగా వచ్చి సభ్యత్వాన్ని ఆన్‌లైన్‌లో నమోదు చేయించుకున్నారు. అంతకముందు సభ్యత్వ నమోదు ద్వారా లభించే ప్రయోజనాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వార్డు టిడిపి ఇన్‌చార్జి మద్దిల రాజశేఖర్, క్లస్టర్ ఇన్‌చార్జి మద్దిల రాజేష్, సత్యనారాయణ, చోడగింజ అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

10వ వార్డు పరిధి ఆదర్శనగర్‌లో వార్డు టిడిపి సీనియర్ నాయకులు బలగ సుధాకరరావు, విఎన్.మూర్తి ఆధ్వర్యాన టిడిపి సభ్యత్వ నమోదు నిర్వహించారు. వార్డు టిడిపి కార్యకర్తలు, సానుభూతి పరులు స్వచ్ఛందంగా పాల్గొని సభ్యత్వాన్ని నమోదు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కేతా సత్యనారాయణ, మామిడి మోహన్, వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు.

యువభారత్ ఆత్మీయ కలయిక

ప్రజాశక్తి - ఆరిలోవ : ఎంతో మందికి యువకులకు ఉచితంగా పోటీ పరీక్షల్లో శిక్షణ ఇచ్చి ఉద్యోగాల్లో స్థిరపడేలా చేయడం, ఎన్నో సేవా కార్యక్రమాలను చేసి నేటి యువతకు ఆదర్శంగా నిలిచిన యువభారత్ ఆధ్వర్యాన అనేక ఉద్యోగాల్లో స్థిరపడ్డ వ్యక్తుల కుటుంబాలతో ఆదివారం ముడసర్లోవ పార్కులో ఆత్మీయ కలయిక నిర్వహించారు. పేద కుటుంబాల నుంచి ఉన్నత ఉద్యోగాలు సంపాదించిన యువకుల తల్లిదండ్రులను మేయర్ హరి వెంకటకుమారి ఘనంగా సన్మానించారు. యువతను మంచి మార్గంలో నడిపించడం, స్థానికంగా సేవా కార్యక్రమాలు చేస్తున్న యువభారత్‌ను ఆమె అభినందించారు. ఈ కార్యక్రమంలో 10వ వార్డు కార్పొరేటర్ మద్దిల రామలక్ష్మి, యువభారత్ వ్యవస్థాపకులు జి.ఎల్లాజీరావు, సభ్యులు జి.కామేశ్వరరావు, శ్రీను, మధు, అప్పారావు, రమణ, జోగారావు, పైడిరాజు తదితరులు పాల్గొన్నారు.

250 మందికి వైద్యపరీక్షలు

ప్రజాశక్తి- ఆనందపురం : మండలంలోని గండిగుండం గ్రామంలో ఆదివారం నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరంలో 250 మంది వైద్య పరీక్షలు నిర్వహించారు స్థానికంగా ఉన్న లిఖిత ప్రాథమిక చికిత్స కేంద్రం వద్ద ఉత్తరాంధ్ర సామాజిక గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం నాయకుడు లోగిశ గణేష్ ఆధ్వర్యాన వైద్య శిబిరం నిర్వహించారు. సుమారు 250 మందికి ఉచితంగా పరీక్షలు జరిపి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆర్ఎంపిల సంఘం ప్రతినిధులు పచ్చిపులుసు కనకారావు, సుధాకర్‌రెడ్డి, నారాయణరావు, గవర సోంబాబు, ఎస్సార్ హాస్పిటల్, విజన్ ట్రీ హాస్పటల్ సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్‌ఎఫ్‌ఎస్ వార్షికోత్సవాన్ని ప్రారంభిస్తున్న మల్లికాంబ తదితరులు

ఘనంగా ఎస్‌ఎఫ్‌ఎస్ వార్షికోత్సవం

ప్రజాశక్తి-సీతమ్మధార : సీతమ్మధారలోని ఎస్‌ఎఫ్‌ఎస్ సిబిఎస్‌ఇ పాఠశాల వార్షికోత్సవాన్ని పాఠశాల ఆవరణలో ఘనంగా నిర్వహించారు. జివిఎంసి ఫైనాన్స్ అడ్వైజర్ అకౌంట్స్ అధికారి మల్లికాంబ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ, ఎస్‌ఎఫ్‌ఎస్ స్కూల్ క్రమశిక్షణతో కూడిన విద్యను అందించే పాఠశాలగా గుర్తింపు ఉందన్నారు. విద్యార్థులు బాగా చదివి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తేవాలన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. దేశభక్తి గీతాలు, భరతనాట్యం, పర్యావరణంపై అవగాహన కలిగించేలా చిన్నారులు వేషధారణతో నృత్యాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఎస్ స్కూల్ ఫాదర్ బి.సురేష్‌బాబు, ప్రిన్సిపల్ విజయ్‌కుమార్, మనోజ్‌కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆరోగ్యానికి నవ్వు అవసరం

ప్రజాశక్తి-సీతమ్మధార : మనిషి ఆరోగ్యకరంగా ఉండాలంటే నవ్వు ఎంతగానో అవసరమని ప్రభుత్వ విప్ గణబాబు అన్నారు. పౌర గ్రంథాలయంలో ఆదివారం హాస్య ప్రియ కామెడీ క్లబ్ 12వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గణబాబు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఎంతో పని ఒత్తిడితో ఉన్న మనుషులకు హాస్య కామెడీ క్లబ్ ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం సంతోషకరమన్నారు. నవ్వు ద్వారా మనిషిలో ఉన్న రోగాలు కూడా నయమవుతాయని పేర్కొన్నారు. హాస్య ప్రియ కామెడీ క్లబ్ ప్రతినిధి ఇమంది ఈశ్వరరావు మాట్లాడుతూ, కళాకారులు హాస్యప్రియులు ప్రోత్సాహంతో ఇంతవరకు నడవడం జరిగిందన్నారు. అనంతరం పలువురు కళాకారులు ప్రదర్శించిన స్కిట్స్ ప్రేక్షకులను ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో రైటర్స్ అకాడమీ అధినేత వివి.రమణమూర్తి, ఆసిప్రియ కామెడీ క్లబ్ అధ్యక్షులు నక్క లక్ష్మణరావు, పలువురు కళాకారులు, ప్రేక్షకులు పాల్గొన్నారు.

అగ్రిగోల్డ్ బాధితులు మరో ఉద్యమానికి సిద్ధం కావాలి

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : అగ్రిగోల్డ్ బాధితులకు ఇచ్చిన హామీని త్వరితగతిన పూర్తి చేయాలని, వారు చెల్లించిన డిపాజిట్ సొమ్మును వడ్డీతో సహా చెల్లించాలని, ఫాస్ట్ ట్రాక్ కోర్టును ఏర్పాటుచేసి ప్రతిరోజూ విచారించాలని, స్పెషల్ పర్పస్ వెహికల్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేయాలని, రాష్ట్రంలో ఉన్న అన్ని జిల్లాలకు ఆ కమిటీ ద్వారా సమస్యలు తెలుసుకొని న్యాయం చేయాలని, అన్యాక్రాంతమైన అగ్రిగోల్డ్ అటాచ్ ఆస్తులను రక్షించాలని, ఇంకా బినామీ ఆస్తులు యాజమాన్యపు దొంగల దగ్గర నుంచి ప్రభుత్వ స్వాధీనం చేసుకోవాలని అగ్రిగోల్డ్ కస్టమర్స్, ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు ముప్పాళ్ల నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. అల్లిపురం సిపిఐ కార్యాలయంలో ఉత్తరాంధ్ర జిల్లాల అగ్రిగోల్డ్ కస్టమర్స్, ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, డిమాండ్ల సాధన కోసం ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ మరో తీవ్ర ఉద్యమానికి శ్రీకారం చుట్టాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తిరుపతిరావు మాట్లాడుతూ, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ ఏర్పాటుకు కీలక పాత్ర పోషించిన అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర అధ్యక్షులు ఈవి.నాయుడు మాట్లాడుతూ, ఈ కూటమి ప్రభుత్వంపై విశ్వాసం ఉందని, త్వరితగతిన సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలని కోరారు. ఈ సమావేశంలో బివి.చంద్రశేఖర్, జిఎస్‌జె.అచ్యుతరావు, మధు, కోటేశ్వరరావు, టిడి.ప్రసాద్, పాత్రుడు పాల్గొన్నారు.

గండి బాబ్జికి ముమ్మన అభినందనలు

ప్రజాశక్తి-పెందుర్తి : ఆంధ్రప్రదేశ్ కో-ఆపరేటివ్ ఆయిల్ సీడ్స్ గ్రోవర్స్ ఫెడరేషన్ ఛైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన గండి బాబ్జిని ఆదివారం జివిఎంసి 95వ వార్డు కార్పొరేటర్ ముమ్మన దేముడు మర్యాదపూర్వకంగా కలిశారు. గండి బాబ్జిని సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోన మంగయ్యనాయుడు, చిట్టిబోయిన శంకరరావు, చిక్కాల సతీష్, ముమ్మన మహాలక్ష్మినాయుడు, కంచిబోయిన వెంకట సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణ విరమిస్తూ మోడీ ప్రకటన చేయాలి

పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న హెచ్‌ఆర్‌ఎఫ్ ప్రతినిధులు

ప్రజాశక్తి- సీతమ్మధార : విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణ నిర్ణయాన్ని ఉపసంహరించుకుంటున్నట్లు ఈ నెల 29న విశాఖ పర్యటనలో ప్రధానమంత్రి నరేంద్రమోడీ ప్రకటించి ప్రజల ఆకాంక్షలను గౌరవించాలని మానవ హక్కుల వేదిక (హెచ్‌ఆర్‌ఎఫ్) విశాఖ జిల్లా 9వ మహాసభ డిమాండ్ చేసింది. నగరంలోని పౌరగ్రంథాలయంలో హెచ్‌ఆర్‌ఎఫ్ ప్రచురణల సంపాదకులు కె.అనురాధ అధ్యక్షతన ఆదివారం 'మన స్టీల్‌ప్లాంట్‌ను కాపాడుకుందాం' అంశంపై వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.శరత్ మాట్లాడారు. స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణను నిలిపివేస్తున్నామని ప్రకటించేలా ప్రధానిపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఒత్తిడి తేవాలన్నారు. దేశ, తెలుగు ప్రజల సంపాదైన విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను కాపాడుకోవడం ప్రతి పౌరుని బాధ్యత అన్నారు. స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటంలో పౌర సమాజం భాగస్వామ్యం మరింత పెరగాల్సిన అవసరం ఉందన్నారు. స్టీల్‌ప్లాంట్‌కు సొంతగనులు కేటాయిస్తే ఏడాదికి రూ.ఐదువేల కోట్ల లాభాలు వస్తాయన్నారు. బొకోరా, రూర్కెలా తదితర స్టీల్‌ప్లాంట్‌ల కంటే ఎక్కువ సామర్థ్యం కల్గిన విశాఖ స్టీల్‌లో తక్కువ మంది ఉద్యోగులు పనిచేసి అత్యుత్తమ సేవలు అందిస్తున్న విషయాన్ని గుర్తించాలన్నారు.

స్టీల్‌ప్లాంట్‌ను ప్రయివేటీకరించేందుకు ఉద్దేశపూర్వకంగా కుట్రలుచేసి, తప్పుడు ప్రచారం ప్రభుత్వం చేస్తోందన్నారు. ఇతర స్టీల్‌ప్లాంట్‌లకు సొంతగనులు కేటాయిస్తున్న ప్రభుత్వం, విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు ఎందుకు కేటాయించడంలేదని పౌరసమాజం ప్రశ్నించాలన్నారు. సొంత గనులు కేటాయించకపోయినా స్టీల్‌ప్లాంట్ లాభాల్లో నడవడంతో, క్రమంగా ప్లాంట్‌ను బలహీన పరిచేసేందుకు గనులు, బొగ్గు కేటాయింపులపై ఆంక్షలు విధించిందని ఆరోపించారు. స్టీల్‌ప్లాంట్ ఉద్యోగులకు జీతాలు సరిగా ఇవ్వకుండా, వారిని మానసికంగా బాధపెడుతున్నారని విమర్శించారు. కార్మికుల హక్కులను యాజమాన్యం ఉల్లంఘిస్తోందన్నారు. నక్కపల్లిలో మిట్టల్ స్టీల్‌ప్లాంట్ వస్తే 20వేల మందికి ఉద్యోగాలు లభిస్తాయని ప్రభుత్వ ప్రచారంలో నిజంలేదని పేర్కొన్నారు.

విశాఖలో పర్యావరణ విధ్వంసంపై పర్యావరణ ప్రచారకర్త సోహన్ హటంగడి మాట్లాడుతూ, బొగ్గు కాలుష్యం, అమ్మోనియం నైట్రేట్‌తో నగర ప్రజల ప్రాణాలకు భద్రతలేకుండా పోయిందని ఆందోళన వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా హెచ్‌ఆర్‌ఎఫ్ ప్రచురించిన పరిశ్రమలలో మరణ మృదంగం, పారిశ్రామిక భద్రత, కాలుష్యంపై నివేదిక పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఆర్‌ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వై.రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

మద్యం షాపును తరలించండి

రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు

సమావేశంలో మాట్లాడుతున్న సనపల జగదీశ్వరరావు

ప్రజాశక్తి -మాధవధార : మాధవధార గ్రామంలో జనావాసాల మధ్య ఏర్పాటుచేసిన వైన్ షాప్‌ను తక్షణమే తరలించాలని మాధవధార గ్రామ స్థానికులు సనపల జగదీశ్వరరావు డిమాండ్‌చేశారు. మాధవధార భరద్వాజ క్షేత్రంలో మాధవధార గ్రామస్తులు కూన వెంకటరావు ఆధ్వర్యాన ఆదివారం రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జగదీశ్వరరావు మాట్లాడుతూ, ఈ వైన్ షాపును బస్టాప్ ప్రాంతంలో ఏర్పాటు చేయడం వల్ల ప్రయాణికులు ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. మాధవధార ఆధ్యాత్మిక ప్రాంతంగా గుర్తింపు పొందిందని, ఈ వైన్ షాపు పరిసర ప్రాంతాల్లో పాఠశాలలు, దేవాలయాలు ఉన్నాయని, ఈ ప్రాంతంలో జన సందడి ఎక్కువగా ఉండటం వల్ల మహిళలకు రక్షణ లేకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ షాపు ఏర్పాటు వల్ల గ్రామంలో ఉన్న యువకులు, ప్రజలు మద్యానికి బానిసలుగా మారే అవకాశం ఉందన్నారు. రోజూ ఉదయం స్కూలుకు వెళ్లే విద్యార్థులు మందుబాబుల వల్ల భయభ్రాంతులకు గురవుతున్నారని తెలిపారు. మద్యం తాగిన మందుబాబులు రోడ్డుపై చిందులు వేస్తూ ట్రాఫిక్‌కు ఇబ్బందులు కలిగిస్తున్నారని పేర్కొన్నారు. తక్షణమే ఇక్కడి నుంచి వైన్ షాపును తరలించాలని, లేకుంటే వైన్ షాప్ ముందు ధర్నా చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో 50వ వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ సనపల వరప్రసాద్, సిపిఎం నాయకులు కూన సత్యనారాయణ, 50వ వార్డు జనసేన పార్టీ అధ్యక్షులు సనపల శివసాగర్, మాధవధార గ్రామస్తులు సనపల శ్రావణ్ కుమార్, సనపల ధనుంజయస్వామి, పేడాడ పాండురంగారావు, బొడ్డేపల్లి రమేష్‌కుమార్, కూన పార్వతి, పప్పల శ్రీదేవి, సనపల వరదరాజు, నంబాల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

'సింహాచలం' అధికారులపై రాపర్తి ఆగ్రహం

ప్రజాశక్తి- వేపగుంట: సింహాచలం దేవస్థానం అధికారుల తీరుపై జివిఎంసి 93వ వార్డు కార్పొరేటర్ రాపర్తి త్రివేణికన్నా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అభివృద్ధి పనులకు ఆటంకాలు కలిగిస్తున్నారని మండిపడ్డారు. వార్డు పరిధిలోని సాయి మాధవనగర్ నుంచి శంకర ఫౌండేషన్ కంటి ఆసుపత్రి వరకు భూగర్భ డ్రెయినేజీ పనులను జివిఎంసి నిధులతో చేపట్టగా దేవస్థానం అధికారులు ఆ పనులను అడ్డుకున్నారు. ఆ భూములు దేవస్థానానికి సంబంధించినవంటూ అక్కడ నిర్మించిన ట్యాంకర్లు, కాలువలను ధ్వంసం చేశారు. ఈ విషయం తెలుసుకున్న కార్పొరేటర్ అక్కడికి చేరుకుని అధికారులు తీరును ఖండించారు. అభివృద్ధిని అడ్డుకుంటే క్షమించబోనని స్పష్టం చేశారు. గతంలో వేసిన తారు రోడ్డు మధ్యలో ఏర్పాటుచేస్తున్న భూగర్భ డ్రెయినేజీ నిర్మాణాన్ని అడ్డుకోవడం ఏమిటని నిలదీశారు. ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబుకు ఫోన్ ద్వారా సమాచారం అందించగా, ఆయన కూడా అధికారులు తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

గర్భాశయ కేన్సర్ నివారణ టీకాలు

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : మహిళల్లో తప్పనిసరి హెచ్‌పివి వ్యాక్సినేషన్‌పై ఎబిసిసి ఆర్‌సిఒజి ఉత్తమ మార్గదర్శకాలను ఆవిష్కరించిందని ఫ వరల్డ్ 2024 ప్రతినిధి నికితా పోర్వాల్ తెలిపారు. ఆర్‌సిఒజి ఆల్ ఇండియా కో-ఆర్డినేటింగ్ కమిటీ హెచ్‌పివి వ్యాక్సినేషన్‌కు మద్దతు ఇస్తుందన్నారు. అర్హత కలిగిన వ్యక్తులందరికీ ఇది ఉపయోగపడుతుందని, దేశంలో హెచ్‌పివి వ్యాధుల నివారణ, నియంత్రణ దిశగా కీలకమైన దశను సూచిస్తుందని తెలిపారు. గర్భాశయ కేన్సర్ నివారణపై ఆయన మాట్లాడారు.

దళితునిపై దాడి చేసిన వారిని శిక్షించాలి

26న కోటబొమ్మాళిలో ధర్నాను జయప్రదం చేయండి

కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు ఎం.సుబ్బన్న

సమావేశంలో మాట్లాడుతున్న సుబ్బన్న

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : శ్రీకాకుళం జిల్లా కోటబొమ్మాళి మండలం, కిట్టుపురం గ్రామంలో దళితుడైన చల్లా అప్పలరాజుపై పాశవికంగా దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు ఎం.సుబ్బన్న డిమాండ్ చేశారు. జగదాంబ సమీపంలోని సిఐటియు కార్యాలయంలో కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) జిల్లా సమావేశం ఆదివారం నిర్వహించారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ, శ్రీకాకుళం జిల్లా కోటబొమ్మాళి మండలం కిట్టుపురంలో దళితుడైన చల్లా అప్పలరాజు గత నెల 26వ తేదీన కారుపై మూత్ర విసర్జన చేశారని పెత్తందార్లయిన ధర్మాన శ్రీను, ధర్మాన ప్రసాదరావు ఆధ్వర్యాన అనుచరులు దాడి చేశారని తెలిపారు. దీనిపై అప్పలరాజు కేసు పెట్టాడని మరుచటి రోజు పెత్తందార్లు ఆయన ఇంటికి వెళ్లి అప్పలరాజును, బంధువులను, విపరీతంగా కొట్టారన్నారు. అప్పలరాజు భార్య దమయంతి తలపై ఇనపరాడ్డుతో కొట్టారని తెలిపారు. ఈ రెండు కేసుల్లోనూ కోటబొమ్మాళి పోలీసు స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేసినా ఎస్‌ఐ తీసుకోలేదు సరి కదా, పెత్తందార్లతో రాజీ చేసుకోమని ఉచిత సలహా ఇచ్చారని తెలిపారు. లేకుంటే అప్పలరాజు మీద నాలుగైదు కేసులు బనాయించి రౌడీషీట్ ఓపెన్ చేస్తానని ఎస్‌ఐ బెదిరించారని తెలిపారు. ఆసుపత్రి నుంచి ఎమ్మెల్సీ రిపోర్ట్ వస్తే గాని ఎస్‌ఐ కేసు నమోదు చేయలేదని చెప్పారు. గత నెల 27న కేసు నమోదు చేసినప్పటికీ, ఇంతవరకూ ఎవ్వరినీ అరెస్టు చేయలేదని తెలిపారు. పెత్తందార్లను తప్పించడానికి కోటబొమ్మాళి పోలీసులు తీవ్ర ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. పెత్తందార్ల అమానుష దాడుల నుంచి దళితులను రక్షించాలని, ఎస్‌ఐని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 26న10 గంటలకు కోటబొమ్మాళి తహశీల్దార్ కార్యాలయం, పోలీస్‌స్టేషన్ వద్ద చేపట్టే ధర్నాను జయప్రదం చేయాలని విజ్ఞప్తిచేశారు. సమావేశంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి టి.చిరంజీవి, టి.నూకరాజు, ఎం.ఈశ్వరరావు పాల్గొన్నారు.

విద్యావ్యవస్థతో ప్రయోగాలు వద్దు : యుటిఎఫ్

స్వర్ణోత్సవ సభలో మాట్లాడుతున్న యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిన్నబ్బాయి

ప్రజాశక్తి. -అనకాపల్లి : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యావ్యవస్థను ప్రయోగశాలగా మార్చడం ఎంత మాత్రం తగదని యుటిఎఫ్‌జిల్లా ప్రధాన కార్యదర్శి గొంది చిన్నబ్బాయి అన్నారు. ఆదివారం స్థానిక సిఐటియు కార్యాలయంలో జిల్లా అధ్యక్షురాలు వత్సవాయి శ్రీలక్ష్మి అధ్యక్షతన యుటిఎఫ్ జిల్లా స్వర్ణోత్సవ సభ ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా చిన్నబ్బాయి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యావ్యవస్థను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రయోగశాలగా మారుస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. సిలబస్‌ను ఇష్టం వచ్చినట్టు మారుస్తూ విద్యార్థులను, ఉపాధ్యాయులను ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు. అలాగే జిఒ 117తో ప్రభుత్వ పాఠశాలలు నిర్వీర్యం అయ్యాయని ఆవేదన వ్యక్తం చేస్తారు. కూటమి ప్రభుత్వం వచ్చాక 117 రద్దు చేస్తామని హామీ ఇచ్చినా అమలులో తాత్సారం చేస్తున్నారని మండిపడ్డారు. ఇటీవల దేశంలో ఎక్కడా లేని విధంగా పాఠశాలల పనివేళలతో ప్రయోగాలు చేస్తున్నారన్నారు. జిఒ 3 రద్దుతో మైదానం నుంచి ఏజెన్సీకి బదిలీ చేయడంతో ఉపాధ్యాయులు ఇబ్బందులు పడుతున్నారని, దీనిపై ఇచ్చిన హామీని కూడా కూటమి ప్రభుత్వం విస్మరించిందన్నారు. రాష్ట్ర కార్యదర్శి అన్నా రాము మాట్లాడుతూ పిఆర్‌సి, ఐఆర్, డిఎలపై పోరాటానికి సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు.

సమావేశంలో పాల్గొన్న సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి జి కోటేశ్వరరావు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి సిఐటియు అండగా నిలుస్తుందని భరోసానిచ్చారు.ముందుగా యుటిఎఫ్ పతాకాన్ని ఆవిష్కరించారు. యుటిఎఫ్‌లో కీలక పాత్ర పోషించిన పలువురిని అభినందిస్తూ జ్ఞాపికలు అందజేశారు. కార్యక్రమంలో జిల్లాలో అన్ని మండలాల నుంచి సభ్యులు పాల్గొన్నారు.

26న ఆర్చరీ క్రీడాకారుల ఎంపిక

ప్రజాశక్తి - పరవాడ: ఎపి అంతర్ జిల్లాల సీనియర్ ఆర్చరీ ఛాంపియన్‌షిప్ రికర్వ్, కాంపౌండ్, ఇండియన్ రౌండ్ విభాగాలలో పాల్గొనేందుకు ఉమ్మడి విశాఖపట్నం జిల్లా ఆర్చర్ల ఎంపిక 26వ తేదీన సంస్కృతి గ్లోబల్ స్కూల్‌లో నిర్వహించనున్నట్లు ఉమ్మడి విశాఖపట్నం జిల్లా ఆర్చరీ అసోసియేషన్ చైర్మన్ పి. సూర్యనారాయణ రెడ్డి తెలిపారు. ఆసక్తి గల క్రీడాకారులు ఈ నెల 26 తేదీ ఉదయం 9 గంటలకు సంస్కృ గ్లోబల్ స్కూల్ ఆర్చరీ గ్రౌండ్‌కు ఫోటో, ఆధార్ కార్డు ,జనన ధ్రువపత్రంతో హాజరు కావాలని కోరారు.

ఎన్‌టిపిసి వ్యర్థాలతో చేపలు మృత్యువాత

ప్రజాశక్తి - పరవాడ : ఎన్‌టిపిసి పరిశ్రమ నుండి వెలువడే రసాయనిక వ్యర్థ జలాలు ఉప్పుటేరులో కలవడం వల్ల మత్స్యసంపద చేపలు, రొయ్యలు, పీతలు మృత్యువాత పడి మత్స్యకారులకు జీవనోపాధి దెబ్బతీస్తున్నాయని చింతకాయల ముత్యాలు ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే విషయమై గతంలో ఎన్నోసార్లు కాలుష్యనియంత్రణ మండలికి ఫిర్యాదు చేసిన ఎటువంటి నివారణచర్యలు తీసుకోవడం లేదన్నారు. దీనిపె 2011లో ముత్యాలమ్మ పాలెం పంచాయితీ మత్స్యకారులందరూ ఎన్‌టిపిసి మెయిన్ గేట్ వద్ద మహా ధర్నా నిర్వహించి, జిల్లా కలెక్టర్‌కు విన్నవించామన్నారు. అప్పట్లో ఎన్‌టిపిసి యాజమాన్యం ద్వారా 60 మందికి శాశ్వత ఉద్యోగాలను కల్పిస్తామని లిఖిత పూర్వక హామీ ఇచ్చినా నేటికీ అమలు చేయలేదన్నారు. దీనిపై ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ స్పందించి తగు చర్యలు చేపట్టడం ద్వారా మత్స్యకారులకు న్యాయం చేయాలని కోరారు. లేకుంటే ఎన్‌టిపిసి మెయిన్‌గేటు వద్ద ధర్నా చేస్తామని హెచ్చరించారు కార్యక్రమంలో ఎంపిటిసి అరిజిల్లి దేవిరవి, మండల పరిషత్ కోఆప్షన్ సభ్యులు మైలపల్లి అప్పన్న పాల్గొన్నారు .

పేద విద్యార్థి చదువుకు ఆర్థికసాయం

ఆర్థికసాయం అందజేస్తున్న దాతలు

ప్రజాశక్తి- పరవాడ: పేద విద్యార్థి చదువుకు పలువురు దాతలు ఆర్థికసాయం అందించారు. కి మునగపాకకు చెందిన కాండ్రేగుల కుమార వెంకట శివరామజోగి ప్రైవేటు సూల్ టీచర్ కొడుకు. చదువులో ముందుండే శివరామజోగి, ఎంబిబిఎస్ చదవాలనే లక్ష్యంతో న్యూఢిల్లీలోని కోచింగ్ సెంటర్ లో శిక్షణ తీసుకుంటున్నాడు. ఫీజు కోసం సాయం అభ్యర్థించడంతో 85వ ఆవర్డు కొండయ్యవలసకు చెందిన మాజీ ఉక్కు ఉద్యోగి, సహ చట్టం కార్యకర్త పట్టారామ అప్పారావు తక్షణమే స్పందించారు .తన మిత్రులైన నిమ్మకూరి రమేష్, బొండా ఈశ్వరరావు, సర్వహిత ఛారిటబుల్ ట్రస్టు గుదే సుశీల గజేంద్రరావు, సాలాపు సూరిబాబు, విందుల వెంకటరమణ, తాండవలక్ష్మి వాసు, మజ్జి శ్రీను, గవర సోమశేఖర్, పామల వసంత, బండారు చందు, పట్టా శ్రీను, టిఎల్‌ఎన్ రావు సహకారంతో రూ. 15 వేలు సమకూర్చి, విద్యార్థి రామ జోగికి అందజేశారు.

విచ్చలవిడి మద్యంతోనే మహిళలపై హింస

మాట్లాడుతున్న ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి లక్ష్మి

ప్రజాశక్తి-అనకాపల్లి : ప్రభుత్వం విచ్చలవిడిగా మద్యం బెల్టు షాపులు పెట్టి అమ్మకాలు జరపడంతో మహిళలపై లైంగికదాడుల, గృహహింసకు గురవుతున్నారని ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి రావి లక్ష్మి, గంటా సుభాషిణి ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేటు వ్యక్తులకు లబ్ధి చేకూర్చే విధంగా మద్యం పాలసీ తీసుకొచ్చి విచ్చలవిడిగా వీధి వీధికి, గ్రామ గ్రామాన మధ్యం అమ్మకాలు సాగిస్తున్నారన్నారు. దీంతో మహిళలపై దాడులు జరుగుతున్నాయని వీటిని అరికట్టాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనకాపల్లి పట్టణంలో 16 మద్యం బార్లు ద్వారా అక్రమ మద్యం వ్యాపారం జరుగుతుందన్నారు.

విశాఖలో లా విద్యార్థినిపై నలుగురు లైంగిక దాడికి పాల్పడ్డారని, అటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలన్నారు.. ఒకపక్క నిత్యవసరాల ధరలు విపరీతంగా పెరగడం వలన సామాన్య ప్రజలు, కూలీలు, కార్మికులు ఇబ్బందులు పడుతుంటే, ఇపుడు ఊరూరా వాడవాడలా మద్యం అందుబాటులో ఉండడంతో సంపాదనను దానికి తగలబెట్టడంతో కుటుంబపోషణ భారమౌతోందని అన్నారు. దీన్ని నివారించకుంటే తీవ్ర ఆందోళనతప్పదని హెచ్చరించారు.

హైడ్రో ప్రాజెక్ట్ ఒప్పందాలను రద్దు చేయాలి

సమావేశం మాట్లాడుతున్న సిపిఎం నేత వెంకన్న

ప్రజాశక్తి- చోడవరం : గత రాష్ట్రప్రభుత్వం అదానీతో అడ్డగోలుగా చేసుకున్న హైడ్రో పవర్ ప్రాజెక్ట్ ఒప్పందాలను తక్షణమే రద్దు చేసుకోవాలని, ఈ వ్యవహారంలో అక్రమాలకు పాల్పడి వేలకోట్లు ముడుపులు తీసుకున్న అధికారులు, నేతలను వెంటనే అరెస్ట్ చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర సభ్యులు డి.వెంకన్న, జిల్లా కమిటీ సభ్యులు వివి.శ్రీనివాసరావు డిమాండ్ చేసారు ఆదివారం సిపిఎం మండల కార్యదర్శి ఎస్వీ నాయుడు అధ్యక్షతన పార్టీ జనరల్ బాడీ సమావేశంలో మాట్లాడుతూ, అల్లూరి, పార్వతీపురం మన్యం జిల్లాల్లో అదానీ హైడ్రో పవర్ ప్రాజెక్ట్ ఒప్పందాలు, అనుమతులకు కూడ అక్రమాలు,అవి నీతి జరిగిందని నేటి రాష్ట్ర ప్రభుత్వం వాటిని వెంటనే రద్దు చేయాలని రూ.1750కోట్ల ముడుపులు ఎరవేసినట్లు అంతర్జాతీయ న్యాయం స్థానంలో కేసు నమోదైన నేపథ్యంలో నాటి అడ్డగోలు అనుమతులన్నీ రద్దుచేయాలని డిమాండ్ చేసారు. విశాఖపట్నంలో అదానీ డేటా సెంటర్‌కు భూకేటాయింపులను రద్దుచేసి, దాన్ని కూడా రాష్ట్ర ప్రభుత్వమే నిర్వహించాలన్నారు. స్మార్ట్‌మీటర్లఒప్పందాలను రద్దు చేసుకోవడంతోపాట గోవాడసుగర్స్‌ను ఆధునికీకరించాలని, బిటి రోడ్డు మరమ్మతులు చేపట్టాలని, అన్ని గ్రామాలకు బస్ సౌకర్యం కల్పించాలని సమావేశంలో తీర్మానించారు. సాంబశివరావు, అప్పారావు, దేముళ్ల పాల్గొన్నారు

అదానీని అరెస్ట్ చేయాలని సిపిఎం ధర్నా

ధర్నా చేస్తున్న సిపిఎం నేతలు

ప్రజాశక్తి. -సబ్బవరం : వేల కోట్ల విద్యుత్ కుంభకోణానికి పాల్పడిన వ్యాపారవేత్త అదానీని వెంటనే అరెస్ట్ చేయాలని సిపిఎం మండల కార్యదర్శి ఉప్పాడ సత్యవతి డిమాండ్ చేశారు ఆదివారం స్థానిక దుర్గమాంబ కళాసీల యూనియన్ కార్యాలయం ఆవరణలో సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప్పాడ సత్యవతి మాట్లాడుతూ స్మార్ట్ మీటర్ల ఒప్పందం విషయంలో అదానీకి వేల కోట్ల ఆదాయం తెచ్చేలా గత వైసిపి ప్రభుత్వం చీకటి ఒప్పందాలు చేసుకుందని ఆరోపించారు. అప్పుడు ప్రతిపక్షంగా ఉన్న టిడిపి, స్మార్ట్‌మీటర్లు, ట్రూఅప్ ఛార్జీలను వ్యతిరేకించి, అధికారంలోకి వచ్చాక అమలుకు పూనుకోవడం సిగ్గుచేటన్నారు. వేల కోట్ల రూపాయల అవినీతికి పాల్పడిన అదానీని తక్షణమే అరెస్ట్ చేసి, విద్యుత్ ఒప్పందాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో కళాసీల సంఘం అధ్యక్షుడు బర్ల

పీలా గోవిందకు సత్కారం

సత్యనారాయణను సత్కరిస్తున్న మురళీ, తదితరులు

ప్రజాశక్తి -అనకాపల్లి : అనకాపల్లి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో అనకాపల్లి నియోజకవర్గ, 80వ వార్డు అధ్యక్షులు బిఎస్‌ఎంకె జోగినాయుడు నేతత్వంలో రాష్ట్ర ఇన్ఫ్రాస్ట్రక్చర్ అర్బన్ డెవలప్మెంట్ చైర్మన్ పీలా గోవింద సత్యనారాయణను స్థానిక సుంకరమెట్ట సత్యనారాయణ స్వామి దేవస్థానం చైర్మన్ బొడ్డేడ మురళి, పాలకమండలి సభ్యులు ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసారు. ఆయనకు జ్ఞాపిక బహుకరించి దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు. ధర్మకర్తల మండలి పాలకవర్గం సభ్యులు పెంటకోట చంద్ర రావు, మారిశెట్టి భాస్కరరావు,సూరిశెట్టి బల్లమ్మ, దొడ్డి భరత్ పాల్గొన్నారు.

అయ్యప్పస్వామి దీక్షాపరులకు భిక్ష

కుమార్‌రాజాను అభినందిస్తున్న వైసిపి నేతలు, అయ్యప్పస్వాములు

ప్రజాశక్తి- అనకాపల్లి : అనకాపల్లి గవరపాలెం వైసిపి నాయకులు వివి.సంతోష్ పుట్టిన రోజు సందర్భంగా ఆదివారం గౌరీ సంఘంలో స్వాములకు భిక్ష ఏర్పాటు చేసారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైసిపి నియోజకవర్గ సమన్వయకర్త మలసాల భరత్ కుమార్ సోదరుడు మలసాల కుమార్ రాజా పాల్గొని సంతోష్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. స్వాముల భిక్షల కార్యక్రమం ప్రారంభించారు. కార్యక్రమంలో 80 వ వార్డు ఇంచార్జ్ కెఎం నాయుడు, పెంటకోట శ్రీను, సూరిశెట్టి సత్తిబాబు, దండా జ్ఞానదీప్, రాజు, పిళ్ళా రాజు, దాడి కుమార్, వెలుగుల కృష్ణ చైతన్య, కాండ్రేగుల శ్యామ్ పాల్గొన్నారు.

బొజ్జన్న కొండకు పోటెత్తిన సందర్శకులు

బొజ్జన్నకొండకు వెళ్తున్న సందర్శకులు

ప్రజాశక్తి -అనకాపల్లి : ప్రముఖ బౌద్ధారామ క్షేత్రం బొజ్జన్న కొండకు కార్తీక మాసం ఆఖరి ఆదివారం సందర్భంగా పెద్ద ఎత్తున సందర్శకులు చేరుకున్నారు. ఉమ్మడి విశాఖ జిల్లా నలుమూలల నుంచి పెద్ద ఎత్తున బస్సులు, వ్యాన్లు, ఆటోలు తదితర వాహనాలతో కుటుంబ సభ్యులకు, పలు పాఠశాలలకు చెందిన విద్యార్థులు చేరుకుని సాయంత్రం వరకు ఆటపాటలతో ఉల్లాసంగా ఉత్సాహంగా గడిపారు. కొండ పరిసర ప్రాంతాల్లో, చెట్ల నీడల్లో, ఆహ్లాదకర వాతావరణంలో పిక్నిక్ సందడి చేశారు.

ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అభినందన

ప్రజాశక్తి- సబ్బవరం.: జాతీయస్థాయిలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ఎటిఎల్ మారథాన్‌లో స్థానిక అంబేద్కర్ గురుకులం విద్యార్థులు ప్రతిభ కనబర్చినట్లు ప్రిన్సిపాల్ ఎన్ రామకృష్ణ తెలిపారు. తమ పాఠశాలకు చెందిన విద్యార్థులు జె.సందీప్, జి. గుణశేఖర్, ఎం. అశోక్ ఈనెల 18 నుండి 22 వరకు అనంతపురం శ్రీకష్ణదేవరాయ యూనివర్సిటీ, అటల్ ఇంక్యుబేషన్ సెంటర్‌లో జరిగిన కర్యాక్రమంలో పాల్గొని, ఐదు రోజులపాటు డిజైన్ ది యంగ్ మార్కెటింగ్, ఐడిఆర్ స్కిల్స్, ప్రోడక్ట్ డిజైన్ స్కిల్స్‌ను నేర్చుకున్నారని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను గైడ్ చేసిన టీచర్ టి రాంబాబు, ప్రిన్సిపాల్ ఎన్ రామకృష్ణలను జిల్లా సమన్వయ అధికారి ఎస్ రూపవతి అభినందించారు.కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సత్యారావు. సిబ్బంది పాల్గొన్నారు.

యుటిఎఫ్ మండల కార్యవర్గం ఎన్నిక

బొడ్డపాటి రామచంద్రరావు నందికోళ్ల గణేష్

ప్రజాశక్తి- చోడవరం : చోడవరం మండల యుటిఎఫ్ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గంలో గౌరవాధ్యక్షులుగా వేగి సూర్య ప్రకాష్ రావు, అధ్యక్షులుగా బొడ్డపాటి రామచంద్ర రావు, సహాధ్యక్షులుగా రాజా రమేష్, మహిళా సహాధ్యక్షురాలిగా వి.చైతన్య శీల,ప్రధాన కార్యదర్శిగా నందికోళ్ల గణేష్, జిల్లా కౌన్సిలర్‌గా బి చంద్రయ్య, కోశాధికారిగా యుఎస్. బాబ్జి ఆడిట్ కమిటీ ప్రతినిధిగా జామి రమేష్ , వేచలపు రామకృష్ణలను ఎన్నుకున్నారు. ఉపాధ్యాయ సమస్యలపై ఏడాది పాటు తాము అంకితభావంతో పని చేస్తామని ఎన్నికైన నూతన కార్యవర్గం ప్రతినిధులు వెల్లడించారు.

'సంఘమిత్ర' సేవలు ఆదర్శనీయం

ప్రజాశక్తి- కె.కోటపాడు : గ్రామీణ ప్రాంతాల్లో పేదలకు విద్య వైద్యంతోపాటు ఇతర సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న సంఘమిత్ర రూరల్ డెవలప్మెంట్ సొసైటీ అందరికీ ఆదర్శనీయమని పద్మ పూజిత చైర్మన్ బసవరాజు అన్నారు. ఆదివారం సంఘమిత్ర సొసైటీ 20వ వార్షికోత్సవాన్ని నిర్వహించారు. ఇఎన్‌టి వైద్య నిపుణులు డాక్టర్ బండారు రామచంద్రరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో బసవరాజు మాట్లాడుతూ అనేక వైద్య శిబిరాలు నిర్వహణతోపాటు మండలంలో 8 ప్రాథమిక పాఠశాలలను దత్తత తీసుకొని రూ.12 లక్షలతో సోలార్ ప్లాంట్లు, కంప్యూటరు సమకూర్చడం అభినందనీయమన్నారు.

సంఘమిత్ర సొసైటీ అధ్యక్షుడు డాక్టర్ బండారు రామచంద్రరావు మాట్లాడుతూ 2004లో 72 మంది సభ్యులతో ఏర్పాటైన సొసైటీలో ఉత్తరప్రదేశ్ మధ్యప్రదేశ్ క్యాడర్లకు చెందిన ఐపిఎస్ అధికారులు కిల్లాడ సత్యనారాయణ, రమేష్ కుమార్, ప్రేమ ఆసుపత్రి డైరెక్టర్ డాక్టర్ ఆదినారాయణరావు లాంటి ప్రముఖులు, ఉద్యోగులు, న్యాయవాదులు, వ్యాపారులు, యువకులు 250 మంది సంఘమిత్ర సేవలో భాగస్వాములయ్యారన్నారు.

ఏటా 60 మంది విద్యార్థులకు ఉపకార వేతనాలు, విద్యార్థులకు పుస్తకాలతోపాటు ప్రతిభ చూపిన 296 మందికి పురస్కారాలు అందజేశామన్నారు. అనంతరం ప్రేమ ఆసుపత్రి డైరెక్టర్ డాక్టర్ ఆదినారాయణరావు, డాక్టర్ బండారు మధుసూదన పాత్రుడు డాక్టర్ లెక్కల గిరినాథ్ దంపతులను వేదికపై సన్మానించారు. కార్యక్రమంలో సొసైటీ కార్యదర్శి బొంతు మంగపతిరావు, డాక్టర్ బండారు అప్పలనాయుడు, బి గోవిందరావు, సూరెడ్డి బాబూ రావు, బివి రమణమూర్తి, మండల మురళీకృష్ణ పాల్గొన్నారు.

భానుమూర్తికి ఘన సత్కారం

ప్రజాశక్తి- కశింకోట : జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శిగా నియమితులైన బోయిన భాను మూర్తిని ఆదివారం కశింకోటలో కాంగ్రెస్ నాయకులు ఘనంగా సత్కరించారు. పుష్పగుచ్ఛాలు అందించి, దుశ్శాలువాతో సన్మానించి, అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో కశింకోట కాంగ్రెస్ నాయకులు మాజీ ఎంపిటిసి కాళ్ళ సత్యనారాయణ, బిసి నేత మాడేపు నాయుడు, వాయిబోయిన రాజు, ఆవాల రామారావు, సన్నేడ గజ్జలు పాల్గొన్నారు.

నేడు మండల పరిషత్‌లో పిజిఆర్ఎస్

ప్రజాశక్తి- దేవరాపల్లి : స్థానిక,మండల పరిషత్ కార్యాలయంలో ఇక నుంచి ప్రతిసోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించనున్నట్లు ఎంపిడిఒ ఎవి.సువర్ణరాజు తెలిపారు. మండల ప్రజలు తమ సమస్యలపై పిజిఆర్ఎస్‌లో అర్జీలు సమర్పించవచ్చని, అన్నిశాఖల మండలశాఖల అధికారులు అందుబాటులోఉండి వాటి పరిష్కారానికి చర్యలు చేపడతారన్నారు. గ్రీవెన్సు అధికారులపై జిల్లాకలెక్టర్‌కు నివేదిక అందించాల్సిన నేపథ్యంలో అధికారులంతా హాజరు కావాలని కోరారు. మండల పరిధిలోని ప్రజలు తమ సమస్యల పరిష్కారానికి ఈ కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని ఎంపిడిఒ కోరారు.

టిడిపిలో కష్టించే వారికి గుర్తింపు

సురేంద్ర, గంగాధర్, తాతయ్యబాబును సత్కరిస్తున్న టిడిపి నేతలు

ప్రజాశక్తి -చోడవరం : తెలుగుదేశం పార్టీలో కష్టబడి పనిచేసిన వారికి తగిన గుర్తింపునివ్వడంతో సకాలంలో సముచిత స్థానం కల్పిస్తారని ఎమ్మెల్యే కెఎస్ఎన్ఎస్.రాజు అన్నారు. ఆదివారం రాయపురాజుపేటలో గవర కార్పొరేషన్ డైరెక్టర్ బొడ్డేటి నాగ గంగాధర్ ఆధ్వర్యంలో గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ల సురేంద్ర, హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ బత్తుల తాతయ్యబాబు, డైరెక్టర్లను టిడిపి శ్రేణులు ఘనంగా సత్కరించాయి. ఈ సందర్భంగా గవరకార్పొరేషన్ చైర్మన్ మళ్ల సురేంద్ర మాట్లాడుతూ, గత ప్రభుత్వ హయాంలో పేరుకే కార్పొరేషన్లు తప్ప, ఎటువంటి అభివృద్ధి జరగలేదన్నారు. ఆది నుంచి గవర సామాజిక వర్గానికి టిడిపి పెద్దపీట వేసిందన్నారు హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ బత్తుల తాతయ్య బాబు మాట్లాడుతూ ఉన్నతవిద్యనభ్యసించి, పార్టీ కోసం కష్టపడిన గంగాధర్‌కు డైరెక్టర్ పదవి వరించిందని, భవిష్యత్‌లో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో తెలుగు రైతు రాష్ట్ర ఉపాధ్యక్షుడు జి బాలు నాయుడు, టిడిపి నాయకులు, జి అచ్చిబాబు, గౌరీ శంకర్, పుతి కోటేశ్వరరావు, స్థానిక సర్పంచ్ రామనాయుడు, లక్ష్మణకుమార్, కార్పొరేషన్ డైరెక్టర్లు, సర్పంచులు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

వైసిపి నుంచి జనసేనలోకి చేరికలు

ఎమ్మెల్యే సుందరపును సత్కరిస్తున్న జనసేన నేతలు

ప్రజాశక్తి - యలమంచిలి :మండలంలోని పద్మరాజుపేట, బయ్యవరం గ్రామాలకు చెందిన మాజీ ఎంపిటిసి బంధం రామకృష్ణ పలువురు నాయకులు వైస్ ఎంపిపి రాజాన శేషు, జనసేన మండల అధ్యక్షులు అన్నం బాబ్జీ ఆధ్వర్యంలో ఆదివారం వైసిపిని వీడి జనసేనలో చేరారు. కూటమి ప్రభుత్వ పాలనపై ఆకర్షితులై జనసేనలో చేరినట్లు తెలిపారు. పాల సొసైటీ మాజీ అధ్యక్షుడు కసిరెడ్డి జోగారావు, వార్డు మెంబర్ ముక్కుర్తి అప్పలనాయుడు, సచివాలయ కన్వీనర్ చంద్రగిరి, పాలసొసైటీ డైరెక్టర్లు జెర్రిపోతుల రమణ పాల్గొన్నారు. పిఎన్ఆర్ పేట నుండి యలమంచిలి జనసేన కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి నానాజీ, ఉపాధ్యక్షులు కంబాల భాస్కరరావు, డెయిరీ సొసైటీ డైరెక్టర్లు జెర్రిపోతుల రమణ, మొగలినరసయ్య, గ్రామ కార్యదర్శి నక్కన అయ్యప్పస్వామి జనసేనలో చేరిన వారిలో ఉన్నారు. వీరందరికీ జనసేన ప్రధాన కార్యదర్శి లాలం సోమునాయుడు, మండల కోశాధికారి డి.భగవాన్, బయ్యవరం జనసేన అధ్యక్షుడు ఎడ్ల నానాజీలతో కలిసి ఎమ్మెల్యే విజయకుమార్ పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు.

కూటమి పాలనలో అందరికీ సముచిత స్థానం

ఎమ్మెల్యే కొణతాలను సత్కరిస్తున్న బ్రాహ్మణులు

ప్రజాశక్తి - కశింకోట : కూటమి ప్రభుత్వ పాలనలో అన్ని కులాలకు సమప్రాధాన్యత, సముచిత స్థానం ఉంటుందని స్థానిక ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ అన్నారు. ఆదివారం మండలంలోని బయ్యవరం ప్రమీలా గార్డెన్‌లో అనకాపల్లి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించి కార్తీక వన సమారాధన, ఆత్మీయ కలయికలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, అనకాపల్లిలో మాజీ ప్రధాని పీవీ నరసింహారావు విగ్రహం ఏర్పాటు, సినీ గేయ రచయిత సిరివెన్నెల సీతారామశాస్త్రి స్మృతిగా ఒక కార్యక్రమం నిర్వహణకు కృషి చేస్తున్నామన్నారు. స్టాల్స్‌ను సందర్శించారు.

సిఎం సహాయనిధి సాయం అందజేత

సాయం చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే బండారు

ప్రజాశక్తి- దేవరాపల్లి : ఆపదలో ఉన్న వారిని, అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వారిని ఆదుకోవడమే ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యమని మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి అన్నారు. ఆదివారం చోడవరం క్యాంప్ కార్యాలయంలో నాలుగు మండలాలకు చెందిన 8 మందికి , రూ. 9 కోట్ల 97 లక్ష 208 లు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇంకా ఎవరైనా బాధితులుంటే పూర్తి బిల్లులతో దరఖాస్తు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో కొప్పల వెలమ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ రొంగలి మహేష్, టిడిపి మండల అధ్యక్షుడు చిటిమిరెడ్డి సూర్యనారాయణ, మాజీ సర్పంచ్ సిరికి సన్యాసినాయుడు, పాచిల కష్ణ ఇర్రా జగ్గారావు ఉన్నారు

ఎఎంఎఎల్ కళాశాలలో ఎన్‌సిసి దినోత్సవం

ప్రజాశక్తి -అనకాపల్లి : స్థానికఎఎంఎఎల్ కళాశాలలో ఆదివారం ఎన్‌సిసి దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా కళాశాల కరస్పాండెంట్ దాడి శ్రీనివాసరావు పాల్గొని మాట్లాడుతూ ఎన్‌సిసిలో చేరడం ద్వారా భవిష్యత్‌లో ఉన్నత విద్య, ఉద్యోగ వకాశాలకు ప్రయోజనముంటుందన్నారు ప్రిన్సిపాల్ డాక్టర్ గెల్ల జయబాబు మాట్లాడుతూ ఎన్‌సిసి ట్రైనింగ్ జీవితంలో ఎన్నో రకాలుగా ఉపయోగపడుతుందని తెలిపారు.ఈ సందర్భంగా ఎన్‌సిసి విద్యార్థులకు వాలీబాల్, క్రికెట్, త్రోబాల్, కబడ్డీ పోటీలను నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. 2024లో అగ్నివీర్‌కు ఎంపికైన క్యాడెట్లను . అనంతరం కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు.కార్యక్రమం లో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ నిరంజన్ కుమార్, ఎన్‌సిసి అధికారులు కెప్టెన్ దాడి జగదీష్, కెప్టెన్ ఎస్ఎస్ఎన్ మూర్తి, సూపరింటెండెంట్ అనురాధ, కాడెట్స్ పాల్గొన్నారు.

కష్టించే వారికి నామినేటెడ్ కొలువులు

ప్రజాశక్తి-.అనకాపల్లి : పార్టీకోసం కష్టపడిన ప్రతిఒక్కరికీ నామినేటెడ్ పదవుల్లో తగిన గుర్తింపు ఇస్తామనిఏపి అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ చైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ స్పష్టం చేశారు. ఆదివారం స్థానిక గవరపాలెం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో క్లస్టర్, యూనిట్, బూత్ ఇంచార్జిలతో సభ్యత్వ నమోదుపై సమీక్షించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ, డిసెంబర్, జనవరి నెలలు నుండి కొత్త పింఛన్లు, రేషన్ కార్డులు మంజూరుకు కూటమి ప్రభుత్వం చర్యలు చేపడుతుతోందన్నారు.

టిడిపి సభ్యత్వ నమోదులో ప్రతి కార్యకర్త భాగస్వామ్యం కావాలని, నియోజకవర్గంలో 30వేల సభ్యత్వాలు లక్ష్యం కావాలన్నారు అత్యధిక సభ్యత్వాలు నమోదు చేసిన వారిని సత్కరించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు కాయల మురళి, బిఎస్ఎంకె జోగి నాయుడు, తలారి కాశీ నాయుడు,మాజీ ఎంపీటీసీ శెట్టి వెంకట రమణ, శ్రీ సూర్యనారాయణ దేవస్థానం చైర్మన్ బొడ్డేడ మురళిపాల్గొన్నారు.

అంధ ఉద్యోగుల నూతన కార్యవర్గం

ప్రజాశక్తి-అనకాపల్లి : స్థానిక కొడిగంటి గోవిందరావు భవనంలో ఆదివారం విజువల్లీ చాలెంజెడ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ (అంధ ఉద్యోగుల సంఘం) అనకాపల్లి, అల్లూరి జిల్లాల నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా కొరుప్రోలు వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శిగా పళ్ల పోతురాజు, అసోసియేట్ ప్రెసిడెంట్‌గా డాక్టర్ కోన బాబురావు, ఆర్గనైజింగ్ సెక్రటరీగా గొల్లవిల్లి సురేష్ కుమార్, మహిళ సెక్రటరీగా గరికపాటి గౌతమి, ట్రెజరర్‌గా కాత్రపల్లి వెంకటరమణ, ఉపాధ్యక్షులుగా పరిశెట్టి అప్పారావు, యస్.నాగమణి జాయింట్, సెక్రటరీలుగా ఎం.అనురాధ, శివ శంకర్ మాస్టర్, ఎన్నికైనట్టు ఎన్నికల అధికారిగా విచ్చేసిన అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు నూతలపాటి వెంకటేశ్వరరావు ప్రకటించారు. ఉప ఎన్నికల అధికారి బమ్మిడి రమణ, ఎన్నికల పరిశీలకులుగా ఆలీ మాస్టారు కార్యవర్గాన్ని ప్రకటించారు. అధ్యక్షులు జి.రవీంద్ర బాబు మార్గదర్శకత్వంలో అంధ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని వెల్లడించారు.

సోమవారంలో ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి- కశింకోట : భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు జన్మదిన వారోత్సవాలను పురస్కరించుకొని ఆదివారం మండలంలోని సోమవరం గ్రామంలో విశాఖపట్నం శివాని హాస్పిటల్ సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. కార్యక్రమాన్ని ప్రోత్సాహకులు, రాష్ట్ర తెలుగు రైతు అధికార ప్రతినిధి గొంతిన శ్రీనివాసరావు చేతుల మీదగా ప్రారంభించారు. ఐదు వందల మంది రోగులకు రక్త పరీక్షలు, ఎముకల సాంద్రత, బిపి, సుగర్, కిడ్నీ పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డాక్టర్ ఆర్ కిరణ్‌కుమార్, డాక్టర్ మనోజ్ కుమార్, డాక్టర్ వెంకట భాస్కర్, డాక్టర్ జ్యోతి, డాక్టర్ రాహుల్, తాళ్లపాలెం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఉల్లింగుల రమేష్, కొత్తపల్లి మాజీ సర్పంచ్ బుదిరెడ్డి గంగయ్య, నారిపల్లి ప్రసాద్, హాస్పిటల్ సిబ్బంది కూటమి నాయకులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

150 మందికి ఉచిత వైద్యసేవలు

ప్రజాశక్తి-దేవరాపల్లి : దేవరాపల్లి రామాలయం వద్ద సంజీవని క్లినిక్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ వైద్య శిబిరాన్ని మాజీ ఎంపిపి కిలపర్తి భాస్కరరావు ప్రారంభించారు. ఎముకల వైద్య నిపుణులు మళ్ల వేణు పాల్గొని, 150 మంది రోగులకు వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మహేశ్వరి నాయుడు, వార్డు మెంబర్ కొల్లి ఈశ్వరరావు, మళ్ల రామకృష్ణ, ఇట్లా నారాయణరావు, చిటిమిరెడ్డి నాయుడు, వరదపురెడ్డి ఎర్రునాయుడు, వైద్య సిబ్బంది ఉన్నారు.

వరి కోతలు వాయిదా వేయాలి

ప్రజాశక్తి- సబ్బవరం : మండలంలో వరి పంటలో రెల్ల రాల్చు పురుగు ఉధృతి, తుఫాను హెచ్చరికల నేపథ్యంలో రైతులు అప్రమత్తంగా ఉండాలని ఎ. పోతల సత్యనారాయణ కోరారు. ఆదివారం పలు గ్రామాల్లో వరి పంటలను పరిశీలించారు. గ్రామ వ్యవసాయ సహాయకుల ద్వారా రైతులను అప్రమత్తం చేస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం 10శాతం వరి కోతలు పూర్తయ్యాయని, మిగతా పొలాల్లో వరి కోతలు సిద్ధంగా ఉన్నప్పటికీ, ఈనెల 27 నుండి 29 వరకు తుపాన్ హెచ్చరికల నేపథ్యంలో వరికోతలు వాయిదా వేయాలన్నారు.

ఆందోళనలో అన్నదాతలు

- తుపాను హెచ్చరికలతో వరి పంటలను కాపాడుకునేందుకు ప్రయత్నాలు

కోటవురట్లలో కుప్పలు పెడుతున్న రైతులు

ప్రజాశక్తి -కోటవురట్ల: ఖరీఫ్ సాగులో చి'వరి'సాగులో రైతుల కష్టాలు అన్నీ ఇన్ని కావు. విత్తన దశ నుంచి కోత దశకు వచ్చే వరకు కష్టాలు వెంటాడుతూనే ఉన్నాయి. ఆదిలో సాగునీటి సమస్య, నాట్ల సమయంలో కూలీల కొరత, నీటి కొరత, అధిక వర్షాల బెడద, ఇలా నానా అవస్థలు పడి పండించిన ఖరీఫ్ వరి చివరి దశకు చేరిన సమయంలో బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనంతో అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు.రాత్రి పగలు కాయకష్టం చేసి పైరును కాపాడుకుంటూ చివరి దశకు చేరుకున్న వరిని కాపాడుకునేందుకు నానా అవస్థలు పడుతున్నారు. కొన్ని ప్రాంతాల్లో కోత దశకు చేరుకున్నాయి. అల్పపీడిన ప్రభావంతో వర్షాలు కురిస్తే పొలం నేల వాలుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.
మండల వ్యాప్తంగా 1745 హెక్టార్లో వరి సాగు చేయగా దాదాపు అన్ని ప్రాంతాల్లో కూడా ఈ క్రాఫ్ నమోదు కార్యక్రమం పూర్తి చేసినట్లు వ్యవసాయ అధికారిని సరోజిని తెలిపారు. అల్పపీడన ప్రభావంతో రైతులను అప్రమత్తంగా ఉండాలని సూచించామని, ప్రస్తుతం పొలం కోతలు అక్కడక్కడ జరుగుతున్నట్లు తెలిపారు. రబీ సీజనకు సంబంధించి రైతులకు మినుములు, పెసలు అందుబాటులో ఉంచుతామని తెలిపారు.

రైతులు అప్రమత్తంగా ఉండాలి

రావికమతం:ఈనెల 26, 27 తేదీలలో తుఫాను ప్రభావం, అధిక వర్షాలు పడే అవకాశం ఉన్నందున రైతులందరూ అప్రమత్తంగా ఉండాలని రావికమతం మండల వ్యవసాయ అధికారిని రూప తెలిపారు. ఈ సందర్భంగా ఆదివారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ,మండలంలో 6,154 ఎకరాలలో వరి పంట సాగు చేయడం జరిగిందన్నారు. ప్రస్తుతం 40 శాతం వరి పంట కోతలు కోయడం జరిగిందని తెలిపారు. ప్రస్తుత తరుణంలో తుఫాను బారిన పడకుండా రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఇప్పటివరకు కోతకోయని రైతులు తుఫాను ప్రభావం తగ్గేవరకు 4 నుండి 5 రోజులు వరకు కోతలు వాయిదా వేసుకోవాలని సూచించారు. పొలంలో నీరు నిల్వ ఉండకుండా నీటిని పొలం నుండి బయటకు వెళ్లే మార్గాలు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు.ఇప్పటికే వరి కోత కోసిన రైతులు పనలను వెంటనే పొలం, కల్లాల వద్ద చిన్న చిన్న కుప్పలుగా పెట్టుకోవాలన్నారు.వరి పనుల తడిస్తే గింజ మొలక రాకుండా, తడిసిన గింజ రంగు మారకుండా ఉండేందుకు 50 గ్రాముల కల్లు ఉప్పు ఒక లీటరు నీటితో కలిపి పిచికారి చేయాలన్నారు. ఆరుగాలం పండిన పంటను కాపాడుకోవాలని తెలిపారు.

వరిని నూరుస్తున్న రైతులు

వరి కోతలను వాయిదా వేసుకోవాలి

గొలుగొండ:ఈ నెల 26, 27 తేదీల్లో భారీ వర్ష సూచన ఉన్న కారణంగా రైతులు తమ వరి పంట కోతలను వాయిదా వేసుకోవాలని గొలుగొండ మండల వ్యవసాయాధికారి కే.సుధారాణి సూచించారు. అదే విధంగా రెల్లరాల్చు పురుగు కుప్పల మీద ఉంటుందని, కావున పంటను ఒక టారాల్పిన్ పరిచి దాని మీద కుప్పలు పెట్టుకోవాలన్నారు. రెల్ల రాల్చు పురుగు నివారణకు ప్రొఫెక్స్ సూపర్, ప్రోఫెనోఫోస్, సైపర్‌మెత్రిన్ 500 ఎంఎల్ ఎకరానికి వరి దుబ్బు మొదళ్లకు చేరేటట్లు సాయత్రం పూట 3 గంటల తర్వాత పూచికారీ చేసుకోవాలన్నారు.

కే.సుధారాణి, మండల వ్యవసాయాధికారి

చెక్కును ఇస్తున్న స్పీకర్ అయ్యన్న

సిఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

ప్రజాశక్తి-నర్సీపట్నం టౌన్:నియోజకవర్గంలో అనారోగ్యానికి గురైన బాధితులకు వైద్య ఖర్చుల నిమిత్తం మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఆదివారం క్యాంప్ కార్యాలయంలో స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు పంపిణీ చేశారు. ఐదు నెలల కాలంలో స్పీకర్ అయ్యన్నపాత్రుడు చొరవతో నియోజకవర్గంలో ఇప్పటివరకు 11 మందికి సీఎం సహాయనిధి చెక్కులు అందజేశారు.ఈ సందర్భంగా స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ, "కుటుంబంలోని ఒకరు అనారోగ్యానికి గురైతే, ఆర్థికంగా కష్టాలు ఎదుర్కొంటారన్నారు.ఈ కార్యక్రమంలో 10వ వార్డు కౌన్సిలర్ రాజుల నాయుడు, జనసేన ఇంచార్జ్ రాజన వీరసూర్యచంద్ర, తదితరులు పాల్గొన్నారు.

మాడుగుల: అనారోగ్యం బారిన పడి లక్షల్లో వ్యయం అయిన అభాగ్యులకు సీఎం సహాయనిధి కొంతమేర ఊరట కలిగిస్తుందని ఎమ్మెల్యే బండారు అన్నారు. ఆదివారం చోడవరం క్యాంప కార్యాలయంలో నియోజవర్గంలో నాలుగు మండలాలకు చెందిన 8 మంది బాధితులకు 9 లక్షల 97వేల 208 రూపాయలు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేశారు. బాధితులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు అద్దేపల్లి జగ్గారావు, మాడుగుల పట్టణ అధ్యక్షులు వడ్డాది రంజిత్వర్మ, పుప్పాల రమేష్, మరువాడ ఈశ్వరరావు, పల్లెల రాము, ధర్మశెట్టి సూరిబాబు, బొడ్డేటి నాయుడు పాల్గొన్నారు.

అంబలం పూజలో పాల్గొన్న అయ్యప్ప భక్తులు

ఘనంగా అయ్యప్ప అంబలం పూజ

ప్రజాశక్తి -కోటవురట్ల:మండల కేంద్రంలో(పేట)వద్ద శనివారం రాత్రి అయ్యప్ప భక్తులు ఘనంగా అంబలం పూజ పూజ కార్యక్రమాన్ని గురుస్వాములు రమణ, సీతారామరాజు, మీసాల స్వామి నిర్వహించారు. అత్యంత సుందరంగా అలంకరించిన అంబలం పీఠాన్ని అయ్యప్ప భక్తులు భక్తి పారవశ్యంతో పూజలో పాల్గొని పేట తుళ్ళి ఆడారు. కార్తీక మాసం కావడంతో పరిసర ప్రాంత ప్రజలు, మహిళలు సైతం అంబలం పూజ కార్యక్రమాలు తిలకించేందుకు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.

బికె పల్లిలో కేంద్రాన్ని పరిశీలిస్తున్న తహశీల్దార్

ఓటు హక్కు నమోదు చేసుకోవాలి

ప్రజాశక్తి-కోటవురట్ల:18 ఏళ్ల నిండిన వారంతా ఓటు హక్కు నమోదు చేసుకోవాలని తహసిల్దారు తిరుమల బాబు తెలిపారు. మండలంలో ఆదివారం బికే పల్లి 3,4, తంగేడు 39,40, పోలింగ్ కేంద్రాల్లో నిర్వహిస్తున్న ప్రత్యేక ఓటరు నమోదు కేంద్రాలను సందర్శించారు. అర్హులందరికీ ఓటు హక్కు కల్పించాలని అదేవిధంగా తొలగింపులు, చేర్పులు, మార్పులు వంటివి డిసెంబర్ 24 నాటికి పూర్తి చేయాలని సిబ్బందికి సూచించారు.

గ్రంథాలయంలో 'చదవడం మాకిష్టం'

ప్రజాశక్తి-గొలుగొండ: గొలుగొండ శాఖా గ్రంథాలయంలో ఆదివారం చదవడం మాకిష్టం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులతో బుక్ రీడింగ్, నీతి కథలు చదివించారు. ఈ సందర్భంగా శాఖా గ్రంథాలయ అధికారి రాజబాబు మాట్లాడుతూ.. ప్రతీ ఆదివారం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు గ్రంథాలయానికి వచ్చే అలవాటు చేసుకోవాలని చెప్పారు.

చదువుతున్న విద్యార్థులు

ఘనంగా విజయ్ జన్మదిన వేడుకలు

నక్కపల్లిలో కేక్ కట్ చేస్తున్న నాయకులు

ప్రజాశక్తి-నక్కపల్లి:తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ జన్మదిన వేడుకలు ఆదివారం నక్కపల్లిలో ఐటీడీపీ జిల్లా అధ్యక్షులు భీమరశెట్టి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా నక్కపల్లి 50 పడకల ఆసుపత్రి లో రోగులకు రొట్టె, పండ్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు. తెలుగుదేశం పార్టీ మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ ముఖ్య అతిధి గా హాజరై స్థానిక ఎన్టీఆర్ విగ్రహం వద్ద కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఐటీడీపీ సభ్యులు గట్టిమి రమేష్, అల్లు మోహన్, మడదా రాంబాబు, గంట్యాడ రమేష్, బాలెం నాగేశ్వరరావు, వాసుపల్లి సత్యం, ఎరిపల్లి సత్తిబాబు, గరగ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

నర్సీపట్నం టౌన్ :తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ జన్మదినాన్ని ఆయన సతీమణి డాక్టర్ సువర్ణ ఘనంగా జరిపారు. స్థానిక బాలసదన్ లో నిరాశ్రయ పిల్లలకు బహుమతులు, మిఠాయిలు అందజేశారు.

మునగపాక: స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ జన్మదిన వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. మండలంలోని వివిధ గ్రామాల నుండి వచ్చిన నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి విజయ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కర్రి సాయికృష్ణ, తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి దాడి ముసలినాయుడు, తెలుగు యువత నియోజకవర్గ అధ్యక్షుడు పెంటకోట విజయ్, గ్రామ శాఖ అధ్యక్షుడు దాడి శివ, పెంటకోట శ్రీరామ్మూర్తి, విల్లూరి నర్సింగరావు, వెలగా మురళి, దాడి భీము నాయుడు, మద్దాల కృష్ణ, దొడ్డి శివ, ఎంవి.ఆర్ నాయుడు, దాడి జగన్నాథరావు, దొడ్డి రమేష, దాడి శ్రీనివాసరావు, జెకె నాయుడు, మల్ల శేషు, సూరిసెట్టి నాయుడు, కాంద్రేగుల శంకర్, దొడ్డి బుజ్జి, బిశెట్టి నాగేష్, గన్నవతుల అచ్యుతరావు పాల్గొన్నారు.

ముగిసిన కార్తీక వన సమారాధన

ప్రజాశక్తి -నర్సీపట్నంటౌన్: బలిఘట్టం ఉత్తర వాహిని తీరంలో వీర వెంకట సత్యనారాయణ స్వామి దేవస్థానం వద్ద వాసవి కళ్యాణమండపం సంఘం, ఎఫ్ ఎఫ్ సి ఆధ్వర్యంలో ఆర్యవైశ్య వన సమారాధన ఆదివారం ముగిసింది. కార్తీక మాసం సందర్భంగా నర్సీపట్నం ఆర్యవైశ్య కార్తీక వన భోజనాలు ఆహ్లాదకరంగా జరిగాయి. ముందుగా వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి జ్యోతి ప్రజ్వలన చేసి పూజలు నిర్వహించారు. చిన్నారులతో వివిధ సంస్కతిక కార్యక్రమాలు నిర్వహించారు. మహిళల డాన్స్‌లు ఆకట్టుకున్నాయి. ఆర్యవైశ్య నాయకులు సుతాపల్లి శ్రావణ్ , ఊడా రాము, జాలుమూరి బంగార్రాజు, వెలగా నారాయణరావులు బహుమతులు అందజేశారు.

బహుమతి ఇస్తున్న నిర్వాహకులు

ప్రార్థనలు చేస్తున్న పాస్టర్లు

ఘనంగా క్రీస్తురాజు ఉత్సవాలు

ప్రజాశక్తి-రోలుగుంట:మండల కేంద్రంలోని రోమన్ కేథాలిక్ చర్చ ఫాదర్ అజయ్ కుమార్ ఆధ్వర్యంలో క్రీస్తురాజు దేవాలయ వేడుకలు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం ప్రారంభమైన ఈ వేడుకలు ఆదివారంతో ముగిశాయి. ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితులు గురుశ్రీ ప్రసాద్, చోడవరం విచారణ కర్తలు పాల్గొన్నారు. ఆయన క్రీస్తురాజు మహోత్సవం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మాడుగుల విచారణ కర్తలు ఫ్రాన్సిస్, బొడ్డేపల్లి డాన్‌బాస్కో కళాశాల ప్రిన్సిపాల్ ఫాదర్ బెన్ని, కొత్తకోట, భోగాపురం, రోలుగుంట, పెదబొడ్డేపల్లి, కొవ్వూరు గ్రామాల నుంచి విశ్వాసులు పాల్గొన్నారు.

26న నిరసనను జయప్రదం చేయాలి

పరవాడలో మాట్లాడుతున్న కోటేశ్వరరావు

ప్రజాశక్తి -పరవాడ: 26న దేశ వ్యాప్త ఆందోళన జయప్రదం చేయాలని కోరుతూ ఆదివారం పరవాడ ఫార్మాసిటీలో సిఐటియు ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు . ఈ సందర్భంగా సిఐటియూ జిల్లా ప్రధాన కార్యదర్శి జి కోటేశ్వరరావు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి సంకీర్ణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతు, కార్మికుల వ్యతిరేకమైన విధానాలు అమలు చేస్తూ కార్పొరేట్లకు ఊడిగం చేస్తున్నారన్నారు. దానికి రాష్ట్రంలో తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమి పార్టీలు కొమ్ముకాస్తున్నాయన్నారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గనిశెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ డాక్టర్ ఎంఎస్ స్వామనాథన్ కమిషన్ సిఫారసులు అమలు చేయాలని, రైతుల ఆత్మహత్యలను నివారించాలని, భూయజమాని ప్రమేయం లేకుండా కౌలు రైతులకు గుర్తింపు కార్డులు రుణ సౌకర్యం కల్పించాలని, జిల్లాలో మూసేసిన షుగర్ ఫ్యాక్టరీలు తెరిపించాలని, చెరకు బకాయిలు చెల్లించాలని, 200 ఉపాధి పనిదినాలు కల్పించాలని, రైతులకు పెట్టుబడి సాయం రూ.20 వేలు వెంటనే ఇవ్వాలని కోరారు.కార్యక్రమంలో సిఐటియు జిల్లా కోశాధికారి వివి శ్రీనివాసరావు, కర్రీ పోతి నాయుడు, చిన్నారావు, సత్తిబాబు, ధారబాబు, కృష్ణ,రాజు పాల్గొన్నారు.

అనకాపల్లి : కేంద్రంలో బిజెపి అనుసరిస్తున్న ప్రజా కార్మిక కర్షక మహిళ వ్యతిరేక విధానాలకు నిరసనగా దేశవ్యాప్తంగా కేంద్ర కార్మిక సంఘాలు కిసాన్ సంయుక్త మోర్చ పిలుపుమేరకు నవంబర్ 26న జిల్లా కేంద్రాల్లో జరుగు ప్రదర్శన, సభలను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆర్ శంకరరావు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు గంటా శ్రీరామ్ పిలుపునిచ్చారు. ఆదివారం జీవీఎంసీ మున్సిపల్ వర్కర్ సమావేశంలో మాట్లాడారు.కార్మికులకు ఉద్యోగ భద్రత, కనీస వేతనాలు అమలు, నిత్యావసరాల ధరల తగ్గింపు, తదితర డిమాండ్లతో చేపట్టే నిరసనను జయప్రదం చేయాలన్నారు కార్యక్రమంలో ఎన్.అజయ్, ఓం శివ,బొమ్మల నాగరాజు, శ్రీను పాల్గొన్నారు.

మునగపాక: ఈనెల 26న అనకాపల్లి నెహ్రూ చౌక్ సెంటర్ వద్ద సంయుక్త కిసాన్ మోర్చా, కార్మిక సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో జరిగే మహాధర్నాను జయప్రదం చేయాలని ఎపీ రైతు సంఘం జిల్లా నాయకులు కర్రి అప్పారావు, కాండ్రేగుల సదాశివరావు పిలుపునిచ్చారు. శనివారం రాత్రి ఈ మేరకు స్థానిక సంతబయలు వద్ద రైతులతో సమావేశంలో మాట్లాడుతూ రైతాంగ, కార్మిక ప్రజావ్యతిరేక విధానాలు అమలు చేయడమే బిజెపి ప్రభుత్వ విధానమని, కార్పొరేట్లు, పెట్టుబడిదారులకు అనుకూలంగా పరిపాలన సాగిస్తున్నాయని మండిపడ్డారు. గిట్టుబాటు ధర కల్పనతో వైఫల్యంతో రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, విద్యుత్ సవరణ చట్టం స్మార్ట్‌మీటర్లతో ఉచిత విద్యుత్‌కు తూట్లు పొడవాలని చూస్తున్నారన్నారు. లేబర్ కోడులను రద్దు చేయాలని, కేరళ తరహాలో రుణ విమోచన చట్టం తేవాలని, కార్మికులకు కనీస వేతనం రూ 26,వేలు అమలు చేయాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో రైతులు టెక్కలి రమణబాబు, పొలిమేర కృష్ణ, కస్పా చిరంజీవిరావు, పెంటకోట శివ, విల్లూరి ఆదిబాబు, బొడ్డేడ త్రినాధరావు, ఆదినారాయణ, సూరిబాబు పాల్గొన్నారు.

యలమంచిలి : దేశ వ్యాప్తంగా కేంద్ర కార్మిక సంఘాలు, కిసాన్ సంయుక్త మోర్చ ఆధ్వర్యంలో 26న జిల్లా కేంద్రాల్లో జరుగు ప్రదర్శన జయప్రదం చేయాలని యలమంచిలి సిఐటియు మండల కమిటీ సమావేశం తీర్మానించింది. మూడవ సారి అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలు తీవ్రతరం చేస్తోందని, కార్మిక చట్టాల్ని సవరించి లేబర్ కోడ్స్ కింద మార్చడం సరికాదని, కనీస వేతనాలు అమలు చయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ సిఐటియు అధ్యక్షులు ఆర్ శంకరరావు, మండల కార్యదర్శి సిహెచ్ శివాజీ, రైతుసంఘం జిల్లా అధ్యక్షులు కర్రి అప్పారావు పాల్గొన్నారు.

అనకాపల్లిలో మాట్లాడుతున్న శంకరరావు

అచ్యుతాపురం : ఈనెల 26న అనకాపల్లిలో తలపెట్టిన మహా ధర్నా జయప్రదం చేయాలని అచ్యుతాపురంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ చేశారు. అచ్యుతాపురం జంక్షన్ నుంచి రామన్నపాలెం, సంత వెదురువాడ, తహశీల్దార్ కార్యాలయం మీదుగా ఎస్ఇజెడ్ వరకు బైక్‌ర్యాలీ సాగింది. ఎపి రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కర్రిఅప్పారావు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ రాము, సిఐటియు మండల కన్వీనర్ కె.సోమనాయుడు, జిల్లా కమిటీ సభ్యులు రాజన్న, సత్తిబాబు, కార్మికులు పెంటయ్య, సన్యాసిరావు, సత్యనారాయణ, కృష్ణ పాల్గొన్నారు.

26న నిరసనను జయప్రదం చేయాలి

రావికమతం: కేంద్ర బీజేపీ ప్రభుత్వం కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఈనెల 26న దేశవ్యాప్త పిలుపులో భాగంగా నర్సీపట్నం, అనకాపల్లి ఆర్డీవో కార్యాలయాల వద్ద కార్మిక, ప్రజా సంఘాల ర్యాలీ, సభను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షురాలు వజ్రపు సత్యవతి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆమె ఆదివారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ, ఈ కార్యక్రమాలకు అన్ని ప్రజా కార్మిక సంఘాలు భారీ ఎత్తున తరలి రావాలని ఆమె కోరారు. కార్మికులకు కనీస వేతనం 26 వేలు ఇవ్వాలన్నారు. భవన నిర్మాణ, హమాలి, ఆటో తదితర అసంఘటిత కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు.

ఎంపిడిఒకు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

జనన, మరణ ధ్రువ పత్రాలివ్వాలి

ప్రజాశక్తి-నక్కపల్లి: జనన, మరణ ధ్రువీకరణ పత్రాలు ఇవ్వాలని రాజయ్యపేట పంచాయితీ వార్డు నెంబర్ మైలపల్లి మహేష్ కోరారు. ఎంపీడీవో డి సీతారామరాజును కలిసి జనన, మరణ ధ్రువీకరణ పత్రాలు అందజేయాలని కోరుతూ వినతిపత్రం అందజేసారు. రాజయ్యపేట పంచాయతీ కార్యాలయంలో 2000వ సంవత్సరం నుండి 2011వ వరకు గ్రామ ప్రజలకు సంబంధించిన జనన మరణ ధృవీకరణ పత్రాలు రికార్డు లేవని చెబుతున్నారని, అధికారులు స్పందించి గ్రామ ప్రజలకు దగ్గర ఉన్న ఆధారాలతో జనన మరణ ధ్రువీకరణ పత్రాలు ఆన్లైన్ లో నమోదు చేసి అందజేయాలని కోరారు. విద్యార్థుల కోసం గ్రామ సచివాలయంలో ఆధార్ క్యాంప్ నిర్వహించాలన్నారు. స్కూల్ రికార్డు, ఆధార్ కార్డులలో విద్యార్థుల పుట్టినరోజు తేదీలు వేరువేరుగా ఉన్నాయని సరి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్కూల్ చైర్మన్ కోడ కాశీరావు, గ్రామస్తులు బోందలపు అప్పలరాజు, వాసపల్లి అప్పలరాజు పాల్గొన్నారు.

అయ్యన్నకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న డైరెక్టర్

స్పీకర్‌ను కలిసిన డైరెక్టర్ రమేష్

ప్రజాశక్తి-గొలుగొండ: రాష్ట్ర శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడును రాష్ట్ర నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ పుల్లేటికుర్తి రమేష్ ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. స్పీకర్ అయ్యన్నకు పుష్పగుచ్ఛం అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం రమేష్ మాట్లాడుతూ, నాయీ బ్రాహ్మణుల సమస్యల కోసం తన వంతు కృషి చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు సవరపు రామకృష్ణ, అల్లంకి బాబురావు, చీపురుపల్లి సత్తిబాబు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిపిఎం నేతలు

స్మార్ట్ మీటర్ల ఏర్పాటును నిలిపేయాలి

ప్రజాశక్తి -కోటవురట్ల: స్మార్ట్ మీటర్ల ఏర్పాటును నిలిపి వేయాలని సిపిఎం జిల్లా నాయకులు ఎం సత్యనారాయణ, మండల నాయకులు డేవిడ్‌రాజు డిమాండ్ చేశారు. ఆదివారం మండలంలో పలు గ్రామాల్లో సందర్శించారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని తుంగలో తొక్కి స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేస్తుందన్నారు.దీంతో ప్రజలపై భారం పడుతుందని, ముందస్తు రీఛార్జ్ కారణంగా గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో అవస్థలు పడాల్సిన వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కన్నయ్య, సూరిబాబు, రమణ, రాజారత్నం పాల్గొన్నారు.

ఐఆర్ఐఎ రాష్ట్ర అధ్యక్షునిగా
సురేష్ బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : విశాఖపట్నం డాల్ఫిన్ డయాగ్నస్టిక్ సర్వీసెస్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ వి.సురేష్ ఇండియన్ రేడియాలాజికల్ అండ్ ఇమేజింగ్ అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాఖ అధ్యక్షునిగా బాధ్యతలు స్వీకరించారు. నగరంలోని ఓ ప్రైవేట్ హోటల్‌లో జరిగిన జనరల్ బాడీ మీటింగ్ సందర్భంగా ప్రమాణ స్వీకారోత్సవాన్ని నిర్వహించారు. ఇండియన్ రేడియాలాజికల్ అండ్ ఇమేజింగ్ అసోసియేషన్ (ఐఆర్ఐఎ) భారతదేశంలోని 25 వేల మంది రేడియాలజిస్ట్‌లతో కూడిన జాతీయ స్థాయి సంఘం. ఇది రేడియాలజీ, ఇమేజింగ్ సైన్సుల రంగంలో జ్ఞానం, విద్య, సాంకేతికతను అభివృద్ధి చేయడానికి కృషి చేస్తుంది. బాధ్యతల స్వీకరణ అనంతరం డాక్టర్ వి.సురేష్ మాట్లాడుతూ సంఘం కోసం తన అభివృద్ధి ప్రణాళికలను వివరించారు. ఈ కార్యక్రమానికి అసోసియేషన్ పూర్వ అధ్యక్షులు డాక్టర్ కిషోర్ కుమార్ అధ్యక్షత వహించగా జాతీయ అధ్యక్షులు డాక్టర్ విఎన్.వరప్రసాద్, ఉపాధ్యక్షులు డాక్టర్ మోహన్ ప్రసాద్ హాజరయ్యారు. రాష్ట్రంలోని అన్ని వైద్య కళాశాలల రేడియాలజీ విభాగాల అధిపతులు సహా అనేక మంది రేడియాలజిస్టులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

బాధ్యతలు స్వీకరిస్తున్న డాక్టర్ వి.సురేష్

వాహనదారులు నిబంధనలు పాటించాలి

ప్రజాశక్తి-కోటవురట్ల: వాహనదారులు నిబంధనలు పాటించేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు స్థానిక ఎస్సై రమేష్ తెలిపారు. ఆదివారం కార్తీక వన భోజనాలకు(పిక్నిక్) పోలవరం తదితర ప్రాంతాలకు వెళ్లే యువత మితిమీరిన వేగంతో వెళ్లరాదన్నారు. మద్యం సేవించి, హెల్మెట్ లేకుండా, త్రిబుల్ రైడింగ్ వంటి వాటికి పాల్పడితే చర్యలు తప్పవన్నారు.

వాహనాలను తనిఖీ చేస్తున్న పోలీసులు

పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

సింహగర్జన పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి -కోటవురట్ల: వచ్చేనెల 8న నిర్వహిస్తున్న ఉత్తరాంధ్ర మాలల సింహగర్జనను విజయవంతం చేయాలని నర్సీపట్నం డివిజన్ మాల మహానాడు కన్వీనర్ చిట్ల చలపతి పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో ఆదివారం గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ నెల 8న విశాఖలో జరగనున్న గురజాడ కళాక్షేత్రం లో సింహగర్జన నిర్వహిస్తున్నామని, రాజ్యాంగానికి వ్యతిరేకంగా చట్టాలు తీసుకురావడం విరుద్ధమన్నారు. దళితుల ఐక్యతను దెబ్బతీసే విధానాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మానుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నడుంపల్లి నూకరాజు, మట్ల గణేష్ ,సహదేవుడు, వరహాలు, నూకరాజు పాల్గొన్నారు.

పర్యాటక ప్రాంతాలు కిటకిట

ప్రజాశక్తి -అనంతగిరి: మండలంలో బొర్రా గుహలతో పాటు ఇతర పర్యాటక ప్రాంతాల్లో పర్యాటకులు పోటెత్తారు. ఆదివారం ప్రముఖ పర్యాటక ప్రాంతాలను తిలకించేందుకు విదేశీ, ఇతర ప్రాంతాలకు చెందిన వేలాది మంది తరలివచ్చారు. ఘట్ రోడ్డుంతా వాహనాల రద్దీ నెలకొంది. రోడ్డుకు ఆనుకొని ఆయా కుటుంబాలు వనభోజనాలు ఏర్పాటు చేసుకున్నారు. డముకు సుంకరమెట్ట, యు పాయింట్, చిట్టంపాడు, తాడిగుడ, .కట్టికి. జలపాతాలను సందర్శించి స్నానాలు చేస్తూ సెల్ఫీలు దిగారు.

డుంబ్రిగుడ:- మండలంలోని పర్యాటక కేంద్రమైన చాపరాయి జలపాతంలో ఆదివారం అధిక సంఖ్యలో పర్యాటకులు పోటెత్తారు.

చాపరాయి వద్ద పర్యాటకుల తాకిడి